జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 40 విశాఖపట్నం | అక్టోబరు 23 శుక్రవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

## సమగ్ర భూసర్వేను
# పక్కాగా నిర్వహించాలి

### భూ సమగ్ర సర్వేపై ముఖ్యమంత్రి జగన్ సమీక్షా సమావేశం



అమరావతి (ప్రజాపాలన) : రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేపై తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శాశ్వతంగా భూహక్కు కల్పించే సమగ్ర సర్వేకు సంబంధించిన ఏర్పాట్లు, టైటిల్ తదితర వివరాలతో పాటు, కృష్ణా జిల్లా తక్కెళ్లపాడు, రామచంద్రునిపేటలో ప్రయోగాత్మకంగా చేపట్టిన భూ సర్వే వివరాలను సమావేశంలో అధికారులు వైఎస్ జగన్‌కు వివరించారు. అనంతరం వైఎస్ జగన్ మాట్లాడుతూ..'శాశ్వత భూహక్కు కల్పనే ధ్యేయంగా సమగ్ర భూ సర్వే చేపడుతున్నాం. దీన్ని పక్కాగా నిర్వహించాలి. ఇప్పుడు అనుకుంటున్నట్లు వచ్చే ఏడాది జనవరి 1న సమగ్ర భూసర్వే మొదలు కావాలి. నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలి. వందేళ్ల తర్వాత సర్వే జరుగుతోంది, దీనివల్ల రాష్ట్రంలో పక్కాగా భూరికార్డుల డిజిటలైజేషన్ అవుతుంది. అత్యాధునిక టెక్నాలజీ.. డ్రోన్‌లు, రోవర్స్ ఉపయోగించి దేశంలో తొలిసారిగా ఈ సర్వే నిర్వహిస్తున్నాం. త్వరలోనే సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయి కాబట్టి, ఆ మేరకు సర్వేయర్లు కూడా ఉండాలి. అలాగే సచివాలయాల్లో తగిన ఏర్పాట్లు చేయాలి. గతంలో రికార్డులు ట్యాంపర్ చేయడానికి చాలా అవకాశం ఉండేది, ఆ పరిస్థితి పూర్తిగా మారాలి. ఎవ్వరు కూడా రికార్డులు తారుమారు (ట్యాంపర్) చేసే అవకాశం లేకుండా డిజిటైజేషన్ జరుగుతుందని' పేర్కొన్నారు. కాగా, అంతకు ముందు సమీక్షా సమావేశంలో అధికారులు పలు అంశాలను వివరించారు. వ్యవసాయ భూములు, గ్రామ కంఠాలు, మున్సిపాలిటీలలో ఈ సర్వే కొనసాగుతుందని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.22 లక్షల చదరపు కిలోమీటర్లలో సర్వే కొనసాగుతుందని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ, పక్కాగా సర్వే చేస్తామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు బృందాల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 4500 బృందాలు పని చేస్తాయని వారు వెల్లడించారు. భౌగోళిక సమాచార వ్యవస్థ(జీఐఎస్) ద్వారా శాటిలైట్ ఫోటోలు పొందడం, ఆ ఇమేజ్‌ను ప్రాసెస్ చేయడం, క్షేత్రస్థాయి పరిశీలన, ఆ తర్వాత సమగ్ర సర్వే సెటిల్‌మెంట్ కొనసాగుతుందని అధికారులు చెప్పారు. డ్రోన్ల ద్వారా స్పష్టంగా గ్రామ కంఠాలను జీఐఎస్ ద్వారా ఫోటో తీస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభమయ్యే సమగ్ర భూ సర్వే రెండేళ్లలో జనవరి 2023 నాటికి పూర్తవుతుందని, మూడు దశల్లో సర్వే కొనసాగుతుందని వివరించారు. సమగ్ర భూసర్వే కోసం 70 కంటిన్యూస్‌లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్స్(బేస్ స్టేషన్లు) ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటికే కొన్నింటిని ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ (విలేజ్) కోర్టులు కూడా ఏర్పాటు అవుతున్నందున వివాదాలు కూడా ఎక్కడికక్కడే వేగంగా పరిష్కారమవుతాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, సీఎస్ నీలం సాహ్ని, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌ప్రసాద్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ అండ్ ఐజీ సిద్ధార్థజైన్‌తో పాటు, రెవెన్యూ శాఖకు చెందిన పలువురు సీనియర్ అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# సీఎం జగన్‌పై కేంద్ర మంత్రి ప్రశంసలు



అమరావతి (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనా నిర్ణయాలను కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి రమేష్ పోక్రియాల్ అభినందించారు. గ్రామ సచివాలయాలు, విద్యాసంస్కరణలను ఆయన ప్రశంసించారు. గురువారం వెబినార్ ద్వారా జరిగిన ఎన్‌సీఈఆర్‌టీ 57వ జనరల్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర మంత్రి రమేష్ పోక్రియల్, అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు, హెచ్‌ఆర్‌డీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో తీసుకున్న ప్రత్యేక చర్యలను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కేంద్ర మంత్రికి వివరించారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన విద్యాకానుక, నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న గోరు ముద్ద పథకాలను వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి రమేష్ పోక్రియల్ మాట్లాడుతూ.. ఏపీ సీఎం వైఎస్ జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థతో చాలా మంచి పాలన అందిస్తున్నారన్నారు. ఆయన తీసుకొచ్చిన వ్యవస్థ ప్రజలకు మంచి మేలు చేస్తోందని అన్నారు. సీఎం జగన్ విద్యార్థుల కోసం చాలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, విద్యామృతం, విద్యా కళశం ఆన్ లైన్ క్లాసులు నిర్వహించటంపై ప్రశంసలు కురిపించారు. విద్యార్థులకు మంచి న్యూట్రీషియన్ ఆహారాన్ని అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వమే అదనంగా బడ్జెట్‌ని కేటాయించి ఇవ్వడం సంతోషమన్నారు. ఏపీ సీఎం చేస్తున్నట్టుగా ఇతర రాష్ట్రాలు కూడా చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా తెలియజేస్తామని అన్నారు.

# అమరావతిలో చంద్రబాబు చేసిన అభివృద్ధేంటి?



తాడేపల్లి (ప్రజాపాలన) : రాజధాని అమరావతి పేరుతో చంద్రబాబు నాయుడుతో పాటు టీడీపీ నేతలంతా ఎంతో దోచుకున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసుని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కృష్ణానది కరకట్టపై కనీసం రోడ్డు కూడా వేయలేకపోయారని విమర్శించారు. రాజధాని శంకుస్థాపన తర్వాత అమరావతిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. రాజధాని కోసం ఎంత అప్పులు చేశారో.. ఎంత తిన్నారో అందరికీ తెలుసని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ఆవేదన అంతా బినామీల భూముల ధరలు గురించే అని ధ్వజమెత్తారు. 1.50 లక్షల కోట్ల అంచనాలు వేసి.. 5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తుచేశారు. గురువారం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు. 'వైస్సార్సీపీకి ఇదే ఆఖరి ఛాన్స్ అని చంద్రబాబు అంటున్నారు. ఎందుకు ఆఖరి ఛాన్స్ అవుతుంది. ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాలు అన్ని ప్రాంతాలు వైఎస్ జగన్ ప్రభుత్వమే ఉండాలని కోరుకుంటున్నారు. అమరావతి పోరాటం కేవలం పచ్చ మీడియాలో మాత్రమే జరిగింది. కమ్యూనిస్టులు దీనిలోకి ఎందుకువచ్చారో అర్థం కావడం లేదు. ఇళ్ల పట్టాలు ఇవ్వొద్దని కోర్ట్ కి వెళ్లిన చంద్రబాబును వెనకేసుకు రావడం ఏమిటి..? ఎందుకు ఇళ్ల స్థలాలను అడ్డుకున్నావ్ అని చెంద్రబాబును అడగలేకపోతున్నారు. అమరావతి పేరు వాడుకున్నారు తప్ప అమరావతి పట్టణాన్ని, దేవాలయాన్ని ఏమైనా అభివృద్ధి చేశారా.? ఐదేళ్లలో అమరావతిలో చంద్రబాబు ఏం చేశారో చెప్పండి. ఐదేళ్లలో హైదరాబాద్ తన ఇంటిని మాత్రం పూర్తి చేసుకున్నారు. చంద్రబాబుకు ఓపిక అయిపోయింది, వయసు అయిపోయింది, ఎన్టీఆర్ని మోసం చేసినప్పటి జవసత్వాలు లేవు. సుమారు 23 సంక్షేమ కార్యక్రమాలు శాశ్వతంగా ఉండిపోయేలా మా నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారు. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న సీఎం జగన్‌ని ప్రజలు ఎలా వదులుకుంటారు. ఒక్కసారి మీ వాళ్ళని ప్రజల్లోకి పంపి వాస్తవాలు తెలుసుకో. కనీసం రైతులకు ఇవ్వాల్సిన ఇన్పుట్ సబ్సిడీ కూడా బకాయి పెడితే మా ప్రభుత్వం ఇచ్చింది. మా మంత్రులంతా నీలా కక్కుర్తి పడేవారు అనుకున్నావా..? ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు. ఆనాడే ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరుగుతుంది అని చెప్పాం. దమ్ముంటే నిరూపించండి అంటూ టీడీపీ నేతలు ప్రగల్బాలు పలికారు. విచారణ వేస్తే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. తప్పు చేయనప్పుడు ఎందుకంత భయం. మళ్లీ మళ్లీ చెప్తాము చంద్రబాబు, ఆయన తనయుడు అంతా అమరావతి పేరుతో దోచుకు తిన్నారు. అమరావతి పేరుతో అమాయక ప్రజలను మోసం చేయకండి. 13 జిల్లాల అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం. ఏ ఒక్క వర్గం కోసం మా ప్రభుత్వం పని చేయదు. అమరావతి అనేది రాష్ట్రంలో ఒక భాగం. తాడేపల్లి, మంగలిగిరిని కలిపి ఒక కార్పొరేషన్గా అభివృద్ధి చేయబోతున్నాం. రాజధానిలోని 29 గ్రామాలను అభివృద్ధి చేస్తాం' అని పేర్కొన్నారు.

# రూ.40కి కేజీ ఉల్లి అందించనున్న ఏపీ ప్రభుత్వం



విజయవాడ (ప్రజాపాలన) : సామాన్యుడి రేటుకు అందకుండా పోయి కంటనీరు తెప్పిస్తున్న ఉల్లిగడ్డ విషయంలో ఏపీ ప్రభుత్వం తీపి కబురు అందించింది. రైతు బజార్ల ద్వారా రాయితీపై రూ.40కే కిలో ఉల్లిపాయలు రేపట్నుంచే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. గురువారం విజయవాడలో కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ.. పెరిగిన ఉల్లి ధరలను నియంత్రించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు ఆదేశాలిచ్చారన్నారు. 5 వేల టన్నుల ఉల్లిని నాఫెడ్ ద్వారా దిగుమతి చేసుకుంటున్నామని.. తక్షణమే వెయ్యి టన్నులు మార్కెట్లోకి తీసుకువచ్చి రైతుబజార్లలో విక్రయిస్తామన్నారు. తొలి దశలో అన్ని ప్రధాన పట్టణాల్లోనూ రైతు బజార్ల ద్వారా కేజీ రూ.40లకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నాణ్యమైన ఉల్లిపాయలను ప్రతి కుటుంబానికి ఒక కేజీ వంతున రొటేషన్ పద్ధతిలో ఇవ్వాలని నిర్ణయించామన్నారు. భారీ వర్షాల వల్ల మన రాష్ట్రంలో కర్నూలు సహా ఇతర రాష్ట్రాలైన తమిళనాడు,కర్నాటక, కేరళ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పంట నష్టం జరగడంతో ఉల్లిరేటుకు రెక్కలొచ్చాయన్నారు. కాగా రాష్ట్రంలో 28 వేల హెక్టార్లలో ఉల్లిసాగు జరుగుతోందని.. మరో నెలలో కొత్త పంట కొంత అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతి ఏటా ఈ సీజన్లో 12 వేల క్వింటాళ్లు కర్నూలు ఉల్లి మార్కెట్లకు వచ్చేదని.. ఇప్పుడు 15 వందల నుంచి 2వేల క్వింటాళ్లు మాత్రమే వస్తోందన్నారు. గతంలో మహారాష్ట్ర నుంచే అత్యధికంగా ఉల్లి దిగుమతులు జరిగేవని.. కానీ అక్కడ భారీ వర్షాలు కురవడంతో పంట దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు. రేపటి నుంచి ఉల్లి విక్రయాలు మొదలుపెట్టి క్రమంగా అన్ని ప్రాంతాల రైతుబజార్లకు విక్రయాలు విస్తరిస్తామన్నారు. గతంలో కూడా ఉల్లి ధరలు పెరిగినప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుని సబ్సిడీపై అందించినట్లు కన్నబాబు పేర్కొన్నారు.

# ప్రభుత్వం దృష్టికి విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లు

### ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్



అమరావతి (ప్రజాపాలన) : విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ నాగులాపల్లి తెలిపారు. వారి డిమాండ్లను ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కోవిడ్-19 కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో అందరికీ తెలుసని, ఇలాంటి సమయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. 1999 నుంచి 2004 వరకూ ఉద్యోగాల్లో చేరిన వారికి పెన్షన్ ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్ నెరవేర్చేందుకు దాదాపు రూ.2 వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి గత నెల 28న యాజమాన్యానికి నోటీసు ఇచ్చి.. ఈ నెల 19 నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టింది.

### ఖచ్చితమైన హామీ ఇవ్వాలి

వర్షాలు, కోవిడ్-19 కారణంగా ఆందోళన విరమించాలన్న ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ విజ్ఞప్తిపై విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేత చంద్రశేఖర్ స్పందించారు. కనీసం వారం రోజుల ముందైనా ఈ విజ్ఞప్తి చేసి ఉంటే పునరాలోచించుకునే వీలుండేదన్నారు. ఆందోళనకు వెళ్తున్న సమయంలో ఎలా ఆపగలమని ఓ ప్రకటనలో ప్రశ్నించారు. కచ్చితమైన హామీ ఇస్తే ఉద్యోగుల్లో నమ్మకం పెరుగుతుందన్నారు.

# బినామీ రాజధాని వద్దంటూ భారీ ర్యాలీ



గుంటూరు (ప్రజాపాలన) : బినామీ రాజధాని వద్దు.. ప్రజా రాజధాని కావాలి అంటూ మందడంలో బహుజన పరిరక్షణ సమితి భారీ ర్యాలీ నిర్వహించింది. ఉద్ధండరాయుని పాలెంలో ప్రధాని శంకుస్థాపన చేసిన శిలాఫలకానికి వినతి పత్రం సమర్పించారు. అభివృద్ధి వికేంద్రకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రాజధానిలో అన్ని వర్గాలు ఉండాలని ప్రధాని అనుకున్నారని, కానీ అమరావతి ఒక వర్గానికి చెందిన రాజధానిగా మారిపోయిందని బహుజన పరిరక్షణ సమితి పేర్కొన్నారు. అమరావతిలో 52వేల మంది పేదలకు ఇళ్లు కేటాయిస్తే టీడీపీ అడ్డుకొని రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రధానిపై దుర్భాషలాడి ఇప్పుడు శిలాఫలకానికి పూజలు చేయడం దారుణమని, అమరావతి పేరుతో బాబు కృత్రిమ ఉద్యమం నడిపిస్తున్నారని ఆరోపించింది.




# కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన సత్తెనపల్లి శాలివాహన సంఘము



గుంటూరు (ప్రజాపాలన) : శాలివాహన సంఘము కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తమును కలిసిన సత్తెనపల్లి శాలి వాహన సంఘము నాయకులు. గుంటూరు పట్టణంలోని ప్రశాంతి నగర్ లో ఇటీవల ప్రకటించిన శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తంను సత్తెనపల్లి శాలివాహన సంఘ నాయకులు పుష్ప గుచ్ఛం, శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండేపూడి పురుషోత్తం మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఋణపడి ఉంటానన్నారు.రాష్ట%శీ%లోని శాలివాహన కులస్తుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు రాబోయే రోజుల్లో మనమందరం ముఖ్యమంత్రికీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి అండగా నిలవాలని సూచించారు.బీసీల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో సాధ్యమవుతుందని 56 బీసీ కోర్పొరేషన్ ఏర్పాటు చేసి నిరూపించారు.అనంతరం ముఖ్యమంత్రి చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు దుడుకు కోటేశ్వరావు, బెజ్జంకి లక్ష్మీ నరసింహ రావు,బెజ్జంకి వీరాంజి, గొట్టంవెంకటేష్, సంగెపుసతీష్, కోటపాటి అంకమ్మ రావు,కోటపాటి శ్రీనివాసరావు,చీర్ల దీన్నే బుల్లెబ్బాయి, పేరుబోయిన ప్రకాష్ రావు, యాదలా పురపు శీను, తదితరులు పాల్గొన్నారు.

# దేవదాయ శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ మృతి



చేబ్రోలు (ప్రజాపాలన) : దేవదాయ ధర్మదాయ శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ శనగ పల్లి. ముని శేఖర రావు గురువారం ఉదయం ఆకస్మికంగా మరణించారు గుంటూరు జిల్లా చేబ్రోలు చెందిన ఆయన జిల్లాలో ప్రముఖ దేవాలయాలకు ఈవోగా పనిచేసి పదోన్నతి పై కర్నూలు జిల్లా సహాయ కమిషనర్ గా పనిచేసి పదవి విరమణ అనంతరం చేబ్రోలు లో స్థిరపడ్డారు దేవదాయ శాఖ అధికారి కంటే అయ్యప్ప స్వామి మాల దారిగా, గురుస్వామిగా గత 40 ఏళ్లుగా చేబ్రోలు ప్రాంతంలో అందరికీ సుపరిచితులు గత 25 సంవత్సరాలుగా అయ్యప్ప మాల దారులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఆయన మృతి పట్ల పలువురు అధికారులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

# గతంలో ప్రజాపాలన ప్రచురణకి స్పందనగా నకిలీ పోలీసులు ముగ్గురు అరెస్టు

చిల్లకల్లు–22అక్టోబర్20 (ప్రజాపాలన) : జగ్గయ్యపేట మండలం పరిధిలోని విజయవాడ టూ హైదరాబాద్ జాతీయ రహదారి 65 పై తెలంగాణా లిక్కర్ ను వాహనాల్లో ఆంధ్రాకు రవాణా చేస్తున్న వారిని బెదిరించి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నట్లుగా ముగ్గురు నకిలీ పోలీసులను అరెస్ట్ చేసినట్లుగా చిల్లకల్లు పోలీస్ స్టేషన్ లో సిఐ చంద్రశేఖర్ ప్రెస్ మీట్ పెట్టి నేరగాళ్ళను చూపించారు.గత ఆగస్టు నెలలో కంచే చేను మేసిన ప్రజాపాలన వార్తలో పోలీస్ శాఖ మరియు ఎన్ఫోర్స్ మెంట్ శాఖలో అక్రమ మార్కులకు సహకరించే వారున్నారని ప్రచురించిన సంఘటన ప్రజలకి తెలిసిందే!దీనితో ఆలస్యంగా స్పందించి అరెస్టులు చేయటం పట్ల పోలీసులను అభినందుస్తున్న ప్రజలు.ఇప్పటికే సర్కిల్ పరిధిలో ఏండ్ల తరబడి స్టేషన్ లు మారూతున్న వారున్నారన విమర్శలు కూడా ప్రజల నుండి వినబడుతున్నాయి.ఇంకా ఎంత మంది ఇంటి దొంగళ్ళు బయటకు వస్తారో వేచి చూడాలని ప్రజలు భావిస్తున్నారు.ఈ ప్రెస్ మీట్ లో చిల్లకల్లు యస్ఐ వి వెంకటేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు



జగ్గయ్యపేట –22అక్టోబర్20 (ప్రజాపాలన) : జగ్గయ్యపేట పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం పోలీస్ స్టేషన్ పై అవగాహన కల్పించేందుకు జగ్గయ్యపేట చేగు స్కూల్లో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు ఆహ్వానించి పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి?ఏ విధంగా పనిచేస్తుంది? పోలీస్ స్టేషన్ లో ఏవేవి ఉంటాయి? పోలీసు సిబ్బంది ఎవరెవరు ఏ పనులు చేస్తారు?అనే అంశాలపై జగ్గయ్యపేట ఎస్ఐ చిన్నబాబు మరియు వారి సిబ్బంది అవగాహన కల్పించారు.

# నిరీక్షణరావు కుటుంబానికి ఆర్థిక సహాయం: రాజులపాటి దంపతులు



చల్లపల్లి (ప్రజాపాలన) : ప్రజాపాలన:చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామం నివాసి పల్లికొండ నిరీక్షణరావు కొంతకాలంగా అనారోగ్యంతో ఉండడంతో ఈ విషయము స్థానిక వైసిపి పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, రమేష్, రాజు, గ్రామస్తుల ద్వారా చల్లపల్లి వైసిపి జెడ్పిటిసి అభ్యర్థిని రాజులపాటి కల్యాణి, హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చైర్మన్, రాజులపాటి శివప్రసాద్ దంపతులు కు తెలియపరచగా వారు స్పందించి ఆర్థికంగా 5000,రూపాయలు నిరీక్షణరావు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది,వెూపి దేవి ద్వారకానాథ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్,కస్తూరి విజయ్ కుమార్, అబ్దుల్ కరీం, ముత్యాల చిట్టబ్బాయి, లక్ష్మీపురం ఎంపిటిసి అభ్యర్థి నూకల వెంకటేశ్వరరావు, పురిటిగడ్డ ఎంపిటిసి అబ్యరిని కాకి విజయకుమారి, అల్లంశెట్టి చలం, యువ నాయకులు ఎడ్ల జగదీష్, పాగోలు సాయికృష్ణ, రాజులపాటి బద్రి, చిలుమూరు సుధీర్ కుమార్, మునిపల్లి నాగమణి, జంపాన వీరబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని తనయొక్క ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# దేశం గర్వించదగ్గ సివిల్ సర్వీస్ అధికారి ఎస్ ఆర్ శంకరన్ దాసరి రంగనాథ్



విజయవాడ (ప్రజాపాలన) : మాజీ ఐఎఎస్ అధికారి ఎస్ ఆర్ శంకరన్86 జయంతి సందర్భంగా విజయవాడలోని అంబేద్కర్ భవనం నందు గల శంకరన్ విగ్రహముకు దళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ మాల యువత అధ్యక్షులు దాసరి రంగనాథ్ పీతల శ్యామ్ రాచకొండ రాము తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం దళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యంత నీతివంతమైన సివిల్ సర్వీస్ ఎస్ ఆర్ శంకరన్ ఒకరని ఆయన సర్వీస్ లో ఉండగానే ఐ టి డి ఎ ,సాంఘిక సంక్షేమ ,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తదితర అంశాలు ఆయన క్రుషి వలనే వచ్చాయని నేటి తరాల సివిల్ సర్వీస్ అధికారులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పేదలకు సేవలు చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో దాసరి రంగనాథ్ రాచకొండ రాము ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు తదితరులు పాల్గొన్నారు.

# బడుగుజన బాంధవుడు ఎస్ ఆర్ శంకరన్ : ఆంధ్ర బహుజన ప్రజావేదిక



అనంతపురం (ప్రజాపాలన) : అనంతపురం జిల్లా, కదిరిలో “ఆంధ్ర బహుజన ప్రజావేదిక”ఆధ్వర్యంలో ఎస్.ఆర్.శంకరన్ (22.10.1934 – 7.10.2020) గారి 87వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల సమర్పించి “ఎస్.ఆర్.శంకరన్ గారు – జోహార్, జోహార్”, “బహుజనుల – ఐక్యత వర్ధిల్లాలి”, “బహుజనుల రాజ్యాధికారం – సాధిస్తాం, సాధిస్తాం” అంటూ బిగ్గరగా నినాదాలు ఇచ్చిన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు మాట్లాడుతూ ఎస్.ఆర్.శంకరన్ బడుగుజన బంధావుడు.ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా శంకరన్ బాధ్యతలు నిర్వహించిన సందర్భంలో దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి బాటలు వేసే అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. “ఒక్క ఏడాదిలోనే 120కి పైగా జీవోలు జారీ చేసిన ఘనత ఆయనది. హరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖను సాంఘిక సంక్షేమశాఖగా మార్చడానికి సంబంధించిన జీవో వాటిలో ఒకటి. సమీకృత ఆదివాసీ అభివృద్ధి సంస్థ (ఐటీడిఏ)లను ఏర్పాటు చేయడంలో, గిరిజన ఉప ప్రణాళికలను ప్రవేశపెట్టడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. 1984లో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేసి వాటిని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు.” ఆయన తన మొత్తం జీవితాన్ని అణగారిన వర్గాల ప్రజల బతుకుల్లో వెలుగులు నింపడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి. జీవితమంతా నిజాయితీగా గడపటమే కాదు, తనకంటూ సొంత ఇల్లు కూడా ఏర్పరచుకోని నిరాడంబరి. ఐఏఎస్ అధికారులు సమాజంలోని అట్టడుగువర్గాల ప్రజలకు ఏ స్థాయిలో సేవ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చో ప్రత్యక్షంగా ఆచరించి చూపించిన మహనీయుడు. “రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పాలనా విభాగాలేవైనా సరే వారి ప్రథమ కర్తవ్యం అణగారిన వర్గాల సమస్యల పరిష్కారమే అని నమ్మి ఆచరించిన వ్యక్తి. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాలనావ్యవస్థను పరుగులు పెట్టించిన ఘనత ఆయనకే దక్కుతుంది”. శంకరన్ గారు తమిళనాడులోని తంజావూరులో 1934 అక్టోబర్ 22న మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. 1956లో ఐఏఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1959లో కర్నూల్ జిల్లా నంద్యాల సబ్‌కలెక్టర్గా, తర్వాత నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేశారు. 1971%--%73 మధ్యకాలంలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఉన్న కుమారమంగళం వద్ద స్పెషల్ అసిస్టెంట్ సెక్రటరీగా పని చేసిన కాలంలో “బొగ్గు గనులను జాతీయం చేయటంలో అయన పాత్ర అత్యంత కీలకమైనది. బొగ్గు గని కార్మికులను బానిసలుగా చూస్తున్న స్థితిలో వారికి రాజ్యాంగపరమైన హక్కులను కల్పించడంలో ఆయన కృషి అభినందనీయం”.విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక అంశాలలో రాణించటానికి తగిన విధానాలు రూపొందించారు. 1976లో వచ్చిన వెట్టిచాకిరీ నిషేధ చట్టం అయన కృషి ఫలితమే అని చెప్పవచ్చు. త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసినప్పుడు అక్కడ కేంద్ర పారామిలటరీ దళాల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు తన శక్తి మేరకు ప్రయత్నం చేశారు. “భారత ప్రభుత్వం శంకరన్ సేవలను గుర్తించి 2005లో పద్మభూషణ్ అవార్డును ప్రకటించగా సున్నితంగా తిరస్కరించి తన నిరాడంబరతను చాటుకున్నారు.” ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో పని చేస్తున్నప్పుడు “ఆయనను బదిలీ చేయగా దానికి నిరసనగా ప్రజలు ఆందోళనకు దిగడం”, వారికి ఆయనపై ఉన్న అచంచల విశ్వాసానికి, నమ్మకానికి నిదర్శనం. ఏ రోజూ ఆయన తన స్వంత పనులకు ప్రభుత్వ వాహనాన్ని వాడుకోలేదు. దానికి ఆయన వ్యతిరేకం. “నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నప్పుడు అక్కడి మహిళా కళాశాలలో సరియైన వసతులు లేవని తెలిసి కలెక్టర్ బంగ్లాను వాడుకోమని ఇచ్చిన ఘనత శంకరన్‌కే దక్కింది”.బిళ్ళ బంట్రోత్ లేకపోతే ఆయనను కలెక్టర్‌గా గుర్తించడం కూడా కష్టమే. అంత సాధారణమైన జీవితాన్ని అయన గడిపేవారు. అందుకే పని చేసిన ప్రతి చోట ప్రజలు ఆయనను “ఐఏఎస్ గాంధీ” అని పిలిచేవారు. పదవీ విరమణ అనంతరం తనకు వచ్చిన పెన్షన్ కూడా పేద ఎస్సి, ఎస్టీ విద్యార్థుల చదువుల కోసం ఖర్చు పెట్టేవారు. పదవీ విరమణ అనంతరం, ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య జరిగిన పోరులో ప్రాణాలు కోల్పోతున్న ప్రజల కోసం మానవతా దృక్పథంతో మేధావులతో కూడిన పౌర స్పందన వేదికను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి, నక్సలైట్లకు మధ్య చర్చలు జరగడంలో ముఖ్యమైన భూమిక పోషించారు. 2004లో ప్రభుత్వంతో మాట్లాడి నక్సలైట్లను శాంతి చర్చలకు ఆహ్వానింపజేయడంలో అనుసంధానకర్తగా వ్యవహరించారు. దేశచరిత్రలోనే దీనిని ఒక అరుదైన సంఘటనగా అభివర్ణించవచ్చు. దళిత మానవహక్కుల కార్యకర్త బెజవాడ విల్సన్‌తో కలిసి “సఫాయి కర్మచారి అందోళన్” అనే సంస్థను స్థాపించి పాకీ పనివారి విముక్తి కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహించి ప్రభుత్వం వారి సంక్షేమం మీద దృష్టి సారించేలా చేశారు. ఆ ఉద్యమం వల్ల ఎంతోమంది చేతితో మలం ఎత్తే అమానవీయ విధుల నుంచి విముక్తి పొందారు. 1985లో కారంచేడు ఘటన అనంతరం బాధితులకు పునరావాసం కల్పించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. “ప్రజల ఐఏఎస్ అధికారి”గా, మహోన్నత మానవతావాదిగా చరిత్రలో నిలచిన శంకరన్ గారి జీవితం నేటి తరం అధికారులకు, సామాజిక ఆర్థిక న్యాయం కోసం కట్టుబడి ఉన్నవారందరికీ స్ఫూర్తిదాయకం. ప్రజా సంక్షేమానికే పూర్తికాలం అంకితమైన ఆయన 2010 అక్టోబర్ 7న హైదరాబాద్‌లో మరణించారు. నిరుపేదల సేవే సిసలైన ప్రజాపాలన అని నిరూపించి కోట్లాది మంది దళిత ఆదివాసీ జీవితాల్లో వెలుగు నింపిన అసలు సిసలు నిజమైన ప్రజాసేవకుడు ఐఏఎస్ శంకరన్ గారు.అతనికి ఐఏఎస్ అనే అధికారం ఉన్నందువలనే తన మంచి మనస్సుతో ప్రజలకు అనేక సేవలు అందించాడు. కనుక ఇటువంటి మహనీయుల సేవలను, ఆశయాలను ఆదర్శంగా తీసుకొని బహుజనుల రాజ్యాధికారం సాధించుకొనుటకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలైన బహుజనులు అందరూ చైతన్యవంతులు కావాలని పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు, రాష్ట్ర నాయకులు వై.ప్రసాద్, కె.ఆర్.హరిప్రసాద్, జిల్లా కో–కన్వీనర్ కె.సాయిశీనా, కదిరి టౌన్ కమిటీ కో–కన్వీనర్లు దేరంగుల భాస్కర్, చారుపల్లి ఆంజనేయులు, పి.ఆదిశేషయ్య, ఈడిగ సంఘం నాయకులు మనోహర్ గౌడ్,పాపన్న, కుల్లాయప్ప, శంకర, దేశేనాయక్,గంగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఏ అధికారంతో మా పంటలను నాశనం చేస్తున్నారు..

## న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం : కూరాకుల దేవదానం దళిత రైతు



చిలకలూరిపేట (ప్రజాపాలన) : యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలోని గల ఉదయపురి కాలనీకి చెందిన కూరాకుల దేవదానం రైతు సాగుచేసుకుంటున్న పచ్చని పత్తి పంటలో డ్రైనేజ్ కాలువ పేరిట అధికార పార్టీ నాయకుల అండదండలతో టి అధికారులు, స్థానిక నాయకులంతా కలిసి జెసిబి ద్వారా తవ్వేశారు. ఇది ఇలా ఉండగా వారి భార్య పేరుతో ఉన్న 96 సెంట్ల వ్యవసాయ భూమీ ఉంది. ఇళ్ల స్థలాల పేరిట 72 సెంట్ల భూమిని అధికారులు కొనుగోలు చేశారు. దానిలో 24 సెంట్ల భూమిలో జొన్న పంట వేసి చుట్టూత పెన్సింగ్ వేస్తే దానిని జెసిపి ద్వారా పడవేసి ఆ పంటను ధ్వంసం చేశారు. కావాలనే తమ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారి కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎటువంటి సమాచారం తెలియజేయకుండా, ముందస్తు నోటీసులు జారీ చేయకుండా అధికార దర్పంతో మా పంటల్ని నాశనం చేస్తున్నారని వారి కుమారుడు సురేషు అధికార పార్టీ నేతల పైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా అధికారుకు వినతుల ద్వారా విన్నవించిన పట్టించుకోలేదన్నారు. అధికారులు ఏ హక్కుతో తమ పంట పొలాలను అధికారులు నాశనం చేశారో అధికారులు సమాధానం చెప్పవలసిన రోజులు దగ్గర లోనే ఉన్నాయన్నారు. స్థానిక నాయకుల మాటలు విని మమ్మల్ని అన్యాయం చేస్తారా... కనీసం మానవతా దృక్పథంతో ఆలోచన చేయకుండా మమ్మల్ని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు అధికారులకు న్యాయం అనిపిస్తుందని ఆక్రోశం వెళ్లగక్కారు. ఏది ఏమైనప్పటికీ మాకు జరిగిన అన్యాయం పై న్యాయ పోరాటం చేయడానికి సిద్ధం చేస్తామని సురేష్ పేర్కొన్నారు.

## నో మాస్క్ నో ఎంట్రీ కార్డ్ లను ప్రదర్శించాలి: సెక్రెటరి



వేటపాలెం (ప్రజాపాలన) : వేటపాలెం సచివాలయ సిబ్బంది గురువారం గ్రామంలోని దుకాణాలు అన్ని తిరుగుతూ షాప్ ప్రతి మజమానికి తమ షాప్ దగ్గర నో మాస్క్ నో ఎంట్రీ కార్డ్ లను ప్రదర్శించాలని తెలియచేసారు. షాప్ దగ్గరకు వచ్చే వారందరూ దూరం పాటిస్తూ మాస్క్ లు తప్పనిసరిగా ఉంటేనే వారిని అనుమతిన్చాలన్నారు. కరోన కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 30 వరకు ప్రజల్లో అవగాహనా కల్పించడానికి రోజుకో కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ఈ రోజు అన్ని షాప్ లను సందర్శించి నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలియచేశామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర కీలకం




కారంపూడి (ప్రజాపాలన) : పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని ఎస్సై గల్ల రవికృష్ణ పేర్కొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ఉదయం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడటంలో ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్పోవలసి ఉంటుందన్నారు. పోలీస్ లేని సమాజం మనం ఊహించలేం అన్నారు. అవసరమైతే 24 గంటలు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విధి నిర్వహణలో ఎంతోమంది వీరమరణం పొందారని వారిని స్మరించుకోవడం పోలీసుల కర్తవ్యం అన్నారు. అనంతరం పట్టణంలో బస్టాండ్ సెంటర్ నుంచి చెక్ పోస్ట్ సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవశకనికి నాంది...బీసీ కార్పొరేషన్లు

### వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ రేవతి



గుంటూరు (ప్రజాపాలన) : పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇటీవల నియమితులైన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల రేవతి ని బుధవారం సత్తెనపల్లి పట్టణానికి చెందిన శాలివాహన సంఘం నాయకులు బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా దేవేళ్ళ రేవతి మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా బీసీలకు కార్పొరేషన్ చైర్మన్ లలో మహిళల కు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డికి దక్కిందన్నారు. బీసీలంతా ఐక్యమత్యంగా ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ కి బిసి లు వెన్నుదన్నుగా నిలిచారని రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదని పార్టీకి బ్యాక్ బోన్ అని ముఖ్యమంత్రి అన్న మాటలను గుర్తు చేశారు. దేశ చరిత్రలో 139 బిసి కులాలకు 56 కార్పొరేషన్లను,672 డైరెక్టర్ లను ఏర్పాటు చేసి నూతన శకానికి నాంది పలికారన్నారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ నాయకులు కుమ్మరి దస్తగిరి, దుడుకు కోటేశ్వరరావు, బెజ్జంకి లక్ష్మీ నరసింహ రావు, బెజ్జంకి వీరాంజి, కోటపాటి అంకమ్మ రావు, కోటపాటి శ్రీనివాసరావు, ఏసుబాబు ,సెగ్గెం సతీష్ పేరుబోయిన ప్రకాశరావు,చీర్లదీన్ని బుల్లెబ్బాయి,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా గుండా శ్రీనివాసరావు



### హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్య సంఘం నేతలు

కారంపూడి (ప్రజాపాలన) : స్థానిక ఆర్యవైశ్య సంఘం నేతలు మాట్లాడుతూ దుర్గి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా గుండా శ్రీనివాసరావు నియమించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని ఆర్యవైశ్యుల కూడా మార్కెట్ యార్డ్ లో చోటు ఇచ్చిన మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సమావేశంలో కరాలపాటీ ఆదినారాయణ చితిరాల కోటేశ్వరరావు కొత్త బ్రహ్మేశ్వర రావు గుండా గోపి సురె సుబ్రహ్మణ్యం ఆత్మకూరు శివరామకృష్ణ ఆకుల శ్రీనివాసరావు మిత్తింటి సాంబశివరావు కలవల శ్రీను ఎకౌంటు శ్రీను ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ స్పూర్తిని చాటిన కొర్రపాటి చెన్నకేశవులు

### మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల కిషోర్ బాబు



గుంటూరు (ప్రజాపాలన) : దళిత రత్న కొర్రపాటి చెన్నకేశవులు 3 వ వర్ధంతి బుధవారం డా బి ఆర్ అంబేడ్కర్ భవనం ఎస్సీ సంక్షేమ హాలులో మాలమహానాడు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ మాలమహానాడు అధ్యక్షులు ఈమని చంద్రశేఖర్ రావు సభాధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిధిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు రావెల కిషోర్ బాబు చెన్నకేశవులు చిత్రపటానికి పూలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడూతూ చెన్నకేశవులు చేసిన ఉద్యమాలు పేద ప్రజలకు రక్షణగా నిలిచాయని అంబేడ్కర్ స్పూర్తిని చాటి చెప్పిన ఉద్యమయోధుడు నేటి తరానికి కూడా ఆదర్శమన్నారు.వారి కుమారుడు కొర్రపాటి సురేష్ కు అండగా నిలుస్తామన్నారు.మరో అతిధిగా విచ్చేసిన మాజీమంత్రివర్యులు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ విమర్శించి కూడా వారితో స్నేహపూర్వక సంబంధం కొనసాగించే మంచి మనిషి అని తన వ్యక్తిత్వంతో కుటుంబ సభ్యులకు అనుచరులకు మంచి గౌరవం సంపాదించిన గొప్ప నాయకుడు నేటితరం నాయకులుకు కూడా స్పూర్తి అన్నారు. కార్యక్రమంలో కొర్రపాటి సురేష్, జనసేన రాష్ట్ర నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు.ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు షేక్ ఖాజావలి.దళిత యువసేన అధ్యక్షుడు దారా అంబేడ్కర్, ఎస్సీ ఎస్టీ ఫోరం అధ్యక్షురాలు నామాల లక్ష్మీ,ఏకలవ్య సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు. మాలమహానాడు నాయకులు బత్తుల అనిల్. ఎస్టీ బిసి మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# శ్రీ శిరిడి సాయి బాబా మందిరం లో ఓం సాయి శ్రీ సాయి జైజై సాయి



నరసరావుపేట (ప్రజాపాలన) : నరసరావుపేట సత్తెనపల్లి రోడ్ లో వేంచేసియున్న శ్రీ శిరిడి సాయి బాబా మందిరము నందు విజయదశమి బాబా వారి పుణ్య తిథి వి 17 10 2020 నుండి ఓం సాయి శ్రీ సాయి జై జై సాయి అనేక ఏకాహం తోటి ప్రారంభం అయినది షిరిడి సాయిబాబా ప్రచార సమితి విజయ్ మారుతిరావు వెంకయ్య గారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా బాబా వారి నామము జరుగుతున్నది భక్తులు విశేషంగా పాల్గొని బాబా వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి బాబా వారి ఆశీస్సులు పొందుతున్నారు 23వ తారీకు గులాబి పూలతో పూజ జ్యోతి ప్రజ్వలన కపిలవాయి విజయ్ కుమార్ 24 వ తారీకు సింగం యోగాంజనేయ శర్మ గారు జ్యోతి ప్రజ్వలన పంచామృత అభిషేకము వెండి పూల పూజ 25వ తారీకున తారీఖున కుమారి శ్రీ వాష్ న పూర అజయ్ కుమార్ సబ్ కలెక్టర్ నరసరావుపేట వారిచే జ్యోతి ప్రజ్వలన, 25 వ తారీఖున స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీనివాస్ రెడ్డి గారిచే జ్యోతి ప్రజ్వలన సాయినాధునికి భస్మాభిషేకం కార్యక్రమము భస్మాభిషేకం కార్యక్రమంలో పాల్గొంటారు అందరూ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నామని శ్రీ శిరిడి సాయి సత్సంగ్ కమిటీ శ్రీ షిరిడి సాయి బాబా మందిరం సత్తెనపల్లి రోడ్డు నరసరావుపేట వారు తెలిపారు.

# చిలకలూరిపేట అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన



చిలకలూరిపేట (ప్రజాపాలన) : చిలకలూరిపేట జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు గురువారం పట్టణంలోని రైతు బజార్ ఎదురు గల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నిరసనలు తెలియ చేసి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, %వా.నా%.సుభాని, పఠాన్ సమద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.రాధాకృష్ణ, సిపిఐ కార్యదర్శి సి.ఆర్ మోహన్, సీపీఐ నాయకులు పేలురి రామారావు, ఏఐవైఎఫ్ సుభాని ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, నవ్యాంధ్ర రాజధానిగా అమరావతికి బీజం పడి 5 ఏళ్లు పూర్తయింది. 2015 అక్టోబర్ 22 విజయదశమి రోజున ప్రధాని మోదీ రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అమరావతి కేంద్రం తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. రెండు నెలల్లోనే 29 వేల మందికి పైగా రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటన చేయడంతో అమరావతి ప్రాశస్త్యం కోల్పోయింది. అటు రాజధానిగా అమరావతినే ఉంచాలని రైతులు ఉద్యమం చేస్తున్నారు. రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా ఉంటుందని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని, అమరావతినే శాశ్వత రాజధానిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జరీనా సుల్తానా, మురుకొండ మల్లిబాబు, షేక్ అజారుద్దీన్, గేరా రాజశేఖర్, షేక్ అబ్దుల్ ఖుమీర్, లోక బ్రహ్మయ్య, అరెమల్లికార్జునరావు,నాంపల్లి రమేష్, ఏలూరి తిరుపతయ్య, షేక్ అబ్దుల్లా బాషా, షేక్ బాజీ, షేక్ జహంగీర్, జవ్వాజి బుచ్చిబాబు,పిల్లి కోటి, బోనం శ్రీనివాస రావు, మాణిక్యరావు,బొంతావేణు,శ్రీరామ్, ఒంటిపులి వెంకట్,గుమ్మా ప్రసాద్, పూర్ణసింగ్, మటన్ సుభాని, అమరా మణి, నరవర్యబాలాజీ సింగ్, తాళ్లూరి భార్గవ్, షేక్ జాకీర్, షేక్ రఫీ, పఠాన్ కరిముల్లా, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ సమీక్ష సమావేశం : పట్టణంలో ర్యాలీ




నరసరావుపేట (ప్రజాపాలన) : నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న టువంటి వారోత్సవాల రెండవ రోజు లో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్ డి ఓ ఆఫీసు పల్నాడు రోడ్డు గడియార స్తంభం ప్రాంతము నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది .సదరు కార్యక్రమంలో నరసరావుపేట తహసిల్దార్ రమణ నాయక్ , మెడికల్ ఆఫీసర్లు, వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర స్వచ్ఛంద సంస్థల వారు పాల్గొన్నారు.

అనంతరం మున్సిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి కార్యాలయం నందు ఛాంబర్ ఆఫ్ కామర్స్, కిరాణా అండ్ ఫాన్సీ అసోసియేషన్ మరియు వెజిటేబుల్ మార్కెట్ కమిటీ సభ్యులతో కోవిడ్ వారోత్సవాలు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యాపారస్తులు తమ తమ కస్టమర్లను దృష్టిలో ఉంచుకొని దూరం పాటిస్తూ శానిటైజర్ మరియు మాస్కులు ధరించని అదేవిధంగా మీరు కూడా కువైట్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ తమ షాపుల ముందు కోవేట్ సంబంధించిన పోస్టర్లు మరియు స్టిక్కర్లు కరపత్రాలు లాంటివి ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు.

మా మున్సిపల్ సిబ్బంది లేదా సచివాలయ సిబ్బంది వారు వచ్చినప్పుడు డు మీ షాపు నందు కోవేట్ నిబంధనలకు సంబంధించి పోస్టులు గాని లేదా స్టిక్కర్లు గాని లేదా కోవిడ్ నిబంధనలు ఉల్లంఘిస్తూ చేసేటటువంటి చర్యల పై ఫైన్ వేయడం జరుగును కావున పట్టణ ప్రజలు మరియు వ్యాపారస్తులు అందరూ సహకారంతోనే ఇలాంటి క్లిష్టమైన సమయంలో మనం కోవిడ్ వారి నుంచి కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. సదరు కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ మహేశ్వర రావు , చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కిషోర్ బాబు, కిరాణా అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ , పాల్గొన్నారు

ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 23, అక్టోబరు 2020

# అగమ్యగోచరంలో భవిష్యత్!

ఒకవైపున కార్మికులు, మరోవైపున రైతులు, చాలీచాలని వేతనాలతో బతుకులీడ్చే వేతన జీవులు, అసంతృప్తితో అల్లాడిపోయే మధ్యతరగతి కుటుంబాలు పాలకవ్యవస్థ కుటిలత్వాన్ని నిరసించడం కండ్లముందు కనిపించే కఠోర వాస్తవం. కళ్ళకు కాషాయగంతలు కట్టుకున్న మీడియా నిజాలు చూపదు, నిజాలు చెప్పదు. తిమ్మినిబమ్మిని చేసే మోదీ జనాకర్షణ అపూర్వమంటూ కిరాయి కీర్తనలు ఆలపించవచ్చు. కాని యావత్ దేశంలో నిత్యమూ, నిరంతరమూ అసంతృప్తి సెగలు ఎగసిపడుతున్నాయి. ఏదో ఒక సమస్య మీద జనాలు వీధుల్లోకి వస్తున్నారు. ఆందోళన బాట పట్టని వర్గమంటూ ఏదీ లేదు, సంపన్నులు వారి తాబేదారులు తప్ప. ఈ వాస్తవాల పూర్వరంగాన భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ శత వార్షికోత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యముంది. యువతకు ఎటు చూసినా నిరాశ, కారుచీకటి, భవిష్యత్తు అంధకార బంధురం... ఏ వ్యక్తిత్వ వికాసమూ వారికి ఉపాధి చూపదు. బతుకుపై ఆశ పెంచదు. అయినా దారి అగమ్యగోచరం. ప్రత్యామ్నాయం ఏమిటో తెలియదు. కోవిడ్-19 విపత్తు నేపథ్యంలో వేలాది మంది ప్రైవేటు టీచర్లు, లెక్చరర్లు ఉద్యోగాలు కోల్పోయి, బతుకు బరువయి భారంగా గడుపుతున్నారు. కరోనా తాకిడి కారణంగా పల్లెలకు వెళ్ళిన కోట్లాదిమంది వలస కార్మికులు అటు పల్లెల్లో పనుల్లేక, ఉపాధి వెదుక్కుంటూ నగరాలకు తిరిగి వచ్చే పరిస్థితి కడు దయనీయం. మూడు దశాబ్దాల ఉదారవాద ఆర్థిక విధానాల దుష్ఫలితాలు అనుభవిస్తున్న ఈ తరానికి ప్రత్యామ్నాయం కావాలి. దానిని చూపగల శక్తి కమ్యూనిస్టు ఉద్యమానిదే. దోపిడీ పీడనల్లేని వ్యవస్థ కోసం నిలబడి కలబడాల్సిన అవసరాన్ని గుర్తు చేయడం కమ్యూనిస్టుల విధి. మరీ ముఖ్యంగా ప్రజల పక్షం అని చెప్పుకుంటున్న కవులు, కళాకారులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు నిజాయితీగా ఆలోచించాలి. క్రియాశీలకంగా వ్యవహరించాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కమ్యూనిస్టులకు కంచుకోటలుగా ఉన్న ప్రాంతాల్లో ఇవాళ నాటి చైతన్యపు తాలూకు జాడలేవీ? ఓట్లపరంగానే కాదు, ఉద్యమాల పరంగానూ కమ్యూనిస్టు చైతన్యం వెల్లివిరిసిన కంచుకోటల్లో ఇవాళ ఏ భావాలు రాజ్యం చేస్తున్నాయి? ఏ రాజకీయాలు జనాల్లో తిరుగాడుతున్నాయి. మంచి పక్కన నిలిచిన కమ్యూనిస్టులకు ఆదరణ ఎందుకు తగ్గిపోయింది? కులవ్యవస్థనీ, దానికి మూలమైన భూస్వామ్యవ్యవస్థని అంతమొందించడానికి మహత్తర పోరాటాలు నిర్వహించిన కమ్యూనిస్టుల మీద అపవాదులు వేస్తున్న విషాద కాలమిది. దొరల దోపిడికీ వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టి, ప్రాణాలు అర్పించిన పార్టీకి, పార్టీ నాయకత్వానికీ కులాన్ని అంటగట్టే దుర్మార్గం ఒక ఏ ఉద్యమాల ఫలితంగా స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామో, వెట్టిచాకిరినుంచి, దొరల దౌష్ట్యం నుంచి విముక్తులమయ్యామో ఆ ఉద్యమాల చారిత్రక పాత్ర అవిస్మరణీయం. అయినా అన్యప్రభావాలకు లోబడి కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు ఉద్యమాలను, కమ్యూనిస్టు పార్టీని అనుమానంగా చూడటం అవాంఛనీయం. భావజాల రంగంలో తగినంత కృషి లోపించడమే దీనికి మూలం. వర్గపోరాటమంటే శత్రువుతో తలపడటమేకాదు, శత్రువుని కట్టడి చేయగల సైద్ధాంతిక రంగంలో నిరంతరాయమైన పోరాటం జరగాలి. ఈ పోరాటం తెలియకనే కొన్ని పరిమితులకు లోబడింది. ఫలితంగా ఈతరానికి కమ్యూనిజం పైన, కమ్యూనిస్టు సిద్ధాంతాలపైన నిర్దిష్టమైన అవగాహన లోపించింది. ఎన్నికల రాజకీయాల ఒరవడిలో కొట్టుకుపోతే అక్కడి గెలుపు ఓటముల ప్రాతిపదికగానే బలబలాల్ని జనాలు అంచనా వేస్తారు. ఓట్లు, సీట్ల లెక్కని పక్కనపెట్టి భావజాల రంగంలో ముందుకు పోవడం ఇవ్వాలటి అవసరం. పెట్టుబడిదారీ వ్యవస్థకు ఏది సరైన ప్రత్యామ్నాయమో చూపడం తప్పనిసరి. 172 ఏండ్ల కిందటనే కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికని అందించడం ద్వారా కారల్ మార్క్స్, ఎంగెల్స్‌లు ప్రత్యామ్నాయం చూపారు. పెట్టుబడిదారీ ప్రపంచీకరణ అస్థిరత్వానికి దారి తీస్తుందని ఆనాడే హెచ్చరించారు. కోవిడ్-19 విపత్తు కాలాన పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యాలు, సంక్షోభాలు దీనినే సూచిస్తున్నాయి. ఈ దేశంలో దాదాపు పదికోట్లమందికి పైగా వలస కార్మికులు ఆకలితో, అర్ధాకలితో అల్లాడటమే పెట్టుబడి మార్కెట్ విధానాల వైఫల్యానికి నిదర్శనం. కేంద్రీకృత అభివృద్ధి, సంపదల అసమ పంపిణీ పర్యవసానాలు ఎంత దుర్మార్గంగా ఉంటాయో కమ్యూనిస్టు ప్రణాళిక స్పష్టంగా చెప్పింది. మార్కెట్‌శక్తుల్ని అంతమొందించకుండా పీడితవర్గానికి విముక్తి లేదని తేటతెల్లం చేసింది. మానవాళి చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్రే అన్న మార్క్స్ మాట, శ్రీశ్రీ సృజించిన 'దేశచరిత్రలు' కవితకు ప్రేరణ. శ్రీశ్రీ మొదలుకొని నిన్న మొన్నటి వరకు మార్క్స్ బోధనలు, కమ్యూనిస్టు సిద్ధాంతాలు దివిటీలుగా సాహిత్యకారులంతా ప్రజాపక్షం నిలిచారు. కానీ ఇటీవలి సంవత్సరాలలో అన్యధోరణులు ఏ రాజకీయాలూ పట్టని కవుల్ని తయారు చేస్తున్నాయి. అవార్డులకీ, సత్కారాలకీ, ప్రశంసాపత్రాలకీ మురిసిపోయే స్థాయికి దిగజారుస్తున్నాయి. సైద్ధాంతిక అధ్యయనం, అవగాహన కొరవడిన ఫలితమిది. కమ్యూనిస్టు ఉద్యమ శతవార్షికోత్సవాల సందర్భాన మొదటగా గుర్తించాల్సింది సైద్ధాంతిక పోరాటం. భావజాల రంగంలో విస్తృతమైన పోరాటం. దీనికి తొలుత అధ్యయనం తప్పనిసరి. కమ్యూనిస్టుపార్టీలవారు, ప్రజాసంఘాల వారు కమ్యూనిస్టు ప్రణాళికని చదవాలి, చర్చించాలి. సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ఉన్న కవులు, రచయితలు, కళాకారులు తప్పనిసరిగా కమ్యూనిస్టు ప్రణాళికని అధ్యయనం చేయాలి. ఇదివరలో గిడుతూరి సూర్యం దీనిని అనువాదం చేశారు. ఆ మధ్యన ఎ.గాంధి భాషని సరళీకరిస్తూ కమ్యూనిస్టు ప్రణాళికని అందంగా అనువదించారు. చక్కటి చదివించే గుణం కలిగిన ఈ పుస్తకాన్ని ప్రతీ కవి, రచయిత చదవాలి. సమూహాలుగా ఏర్పడి అధ్యయనం చేయడమే గాక చర్చించాలి. ఒక కావ్యంలా చదవాలి. అలా చదివించే అమేయమైన శక్తి కమ్యూనిస్టు ప్రణాళికకు ఉంది. దోపిడీ పీడనల్లేని సమాజం కోసం మార్క్స్, ఎంగెల్స్ కన్న కలల సంపుటి ఇది. ఈ కలలు ఆదర్శాలు కావు, సంఘటితమై కలబడితే సాకారం చేసుకోగల వాస్తవిక స్వప్నాలు. చాలా దేశాల విశ్వవిద్యాలయాల సిలబస్‌లో కమ్యూనిస్టు ప్రణాళిక ఉంది. ఇక్కడ మన దగ్గర విశ్వవిద్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, విద్యార్థి సంఘాలలో కమ్యూనిస్టు ప్రణాళిక పరివ్యాప్తం కావాలి. స్టడీ సర్కిళ్ళుగా ఏర్పడి చదివి, చర్చించాలి. ఆర్థిక సంస్కరణల పేరిట ప్రభుత్వాలు ఎన్ని కుప్పిగెంతులు వేసినా ఆర్థిక మాంద్యం నుంచి బయటపడటం అసాధ్యం. కొందరు వ్యక్తుల్ని సంపన్నుల్ని చేసి, కోట్లాది ప్రజానీకాన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేసే కార్పోరేట్ క్రౌర్యం అంతం కావడం తప్పనిసరి. ఇందుకు అవసరమైన చోదకశక్తుల కర్తవ్యాన్ని కమ్యూనిస్టు ప్రణాళికలోనే కాదు, మరింత సవివరంగా 'దాస్ కాపిటల్' గ్రంథంలో వివరించారు కారల్ మార్క్స్. శ్రామికులు తమ చెమట చిందించి సృష్టించే 'అదనపు విలువ'ని కొల్లగొట్టే మార్కెట్‌శక్తుల బీభత్సాన్ని కాపిటల్ గ్రంథంలో విశ్లేషించారు. ఉత్పత్తి సాధనాల యజమానులు అదనపు విలువని కాజేసి లాభాల మీద లాభాల్ని పోగు చేసుకుంటారు. వారే సమాజంలో సకల రంగాలపై పెత్తనం చెలాయిస్తారు. మంచీచెడుల్ని నిర్ణయిస్తూ సామాన్యుల జీవితాల్ని శాసిస్తారు. ఈ దుర్మార్గం శతాబ్దాలుగా సాగుతున్నందునే మానవజాతి చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్రే అన్నాడు మార్క్స్. ఈ చరిత్ర సారాన్ని తెలుసుకుంటూ పీడనకు తావు లేని సమాజం కోసం కృషి చేయడం మంచి పక్కన నిలబడే వారి పని. ఈ విధి నిర్వహణకు మనల్ని ఉద్యుక్తుల్ని చేసే సైద్ధాంతిక ఆయుధాలు కమ్యూనిస్టు ప్రణాళిక, పెట్టుబడి గ్రంథాలు.

## ముందు కమ్యూనిస్టువయితేనే...

మంచీచెడులు సాపేక్షికాలు కావు. ఇక్కడ తటస్థతకు తావు లేదు. మంచితనం, మంచి భావాలన్నవి స్పష్టంగానే ఉన్నాయి. మంచి వైపు నిలబడటమంటే ఒక మనిషి మరో మనిషిని దోచుకోకుండా ఉండటం. ఏ రకమైన పీడనకు లోను చేయకుండా వ్యవహరించటం. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఈ పీడన, వివక్ష, పెత్తందారీతనం అనేకరూపాల్లో ఉండి మనుషుల్ని న్యూనతపరుస్తున్నాయి. దానిని అర్థం చేసుకోవాలంటే చరిత్రని అధ్యయనం చేయాలి. మానవాళి చరిత్ర అంతా హింసతో, యుద్ధాలతో ఎందుకు తల్లడిల్లిపోయిందో అవలోకించాలి. దాస్ కాపిటల్ అధ్యయనమే ఇందుకు తగిన ఉపకరణం. కనుక మీరు ఏ రంగంలో ఉన్నా, ఏ వృత్తి వ్యాపకాలు నిర్వహిస్తున్నా కాపిటల్ చదవాలి. కాపిటల్ అధ్యయనమే మీరు కమ్యూనిస్టులుగా రూపాంతరం చెందడానికి దారి చూపుతుంది. మీరు ఏ రంగంలో ఉన్నా ముందు కమ్యూనిస్టులు కావడం ఎందుకో తెలుసుకోగలుగుతారు. ఇవాళ అందరూ 'ప్రజలు, ప్రజాసేవ, ప్రజలే దేవుళ్ళు' అని మాటలు చెబుతారు. ప్రజలను బిచ్చగాళ్ళుగా చేసి, వారిని ఉద్ధరించే అవతార పురుషులుగా నిలిచిపోవాలనుకుంటారు. కానీ ఈ సమాజంలో ప్రతి వ్యక్తి తన శక్తి కొలది శ్రమించి, తన అవసరాల మేరకు మాత్రమే ప్రతిఫలం తీసుకోవాలన్నది కమ్యూనిస్టు సిద్ధాంత సారాంశం. ఈ సుగుణం, నమ్మిక లేనివారు ఎన్నడూ కమ్యూనిస్టులు కాలేరు. ఈ సుగుణానికి మూలమైన కమ్యూనిస్టు ప్రణాళిక, దాస్ కాపిటల్ అధ్యయనం సమాజంలో ఎంత విస్తారంగా పెరిగితే అంతగా మార్కెట్‌శక్తుల వ్యతిరేక చైతన్యం ఇనుమడిస్తుంది. తద్వారా కమ్యూనిస్టు ఉద్యమ కృషి జనాలకు భరోసా ఇస్తుంది. ప్రపంచీకరణకు ప్రత్యామ్నాయం ఉందన్న విశ్వాసాన్ని ప్రజల్లో ప్రోది చేస్తుంది. ఈ నమ్మకం తొలుత ప్రజల కోసం పని చేసే సంఘాల్లో, వ్యక్తుల్లో బలంగా పాదుకోవాలి. నిరంతరం జనాల మధ్య పనిచేసే ఉపాధ్యాయులలో, కవులు, కళాకారుల్లో నెలకొనాలి. కనుక కమ్యూనిజాన్ని విశ్వసించేవారు కమ్యూనిస్టు సిద్ధాంతాల అధ్యయన విస్తృతిని ప్రథమ కర్తవ్యంగా తలపోయాలి.

# కరోనా చికిత్సలో యువకెరటం




కరోనాకు వ్యాక్సిన్ కనుగొనేందుకు వందలాది శాస్త్రవేత్తలు అలుపెరగకుండా ప్రయత్నిస్తున్న ఈ సమయంలో ఒక స్కూలు విద్యార్థిని తన సైన్స్ ప్రాజెక్ట్‌తో కరోనాపై పోరులో కొత్త ఆశలు రేపుతోంది. కరోనా వైరస్ వృద్ధిని నియంత్రించే ప్రొటీన్‌కు అతుక్కునే ఒక పదార్థాన్ని రూపొందించింది అనికా చేబ్రోలు అనే యువ శాస్త్రవేత్త. అంతేకాదు '3క యంగ్ సైంటిస్ట్ ఛాలెంజ్'లో విజేతగా నిలిచిన ఈ ఇండియన్ అమెరికన్ విశేషాలివి. కరోనా వైరస్ వ్యాప్తి, వృద్ధిని అరికట్టే దిశగా యువపరిశోధకులు సైతం పరిశోధనలు, ప్రాజెక్టులు చేస్తున్నారు. ప్రపంచం ఎదుర్కొనే సమస్యల మీద ఆవిష్కరణలు చేస్తున్న వారిని ప్రోత్సహించేందుకు అమెరికాలో నిర్వహించిన '3క యంగ్ సైంటిస్ట్ ఛాలెంజ్'లో పద్నాలుగేళ్ల అనికా విజేతగా నిలిచింది. కరోనా వైరస్‌ను అంతమొందించేందుకు ఆమె చేపట్టిన సైన్స్ ప్రాజెక్ట్ ఇప్పుడు అందరిలోనూ ఆశలు రేపుతోంది. "నేను కనిపెట్టిన పదార్థం కరోనా వైరస్ (సార్స్ కోవ్-2వైరస్)లోని ఒక ప్రొటీన్‌కు అతుక్కుంటుంది. ఆ తరువాత ఆ ప్రొటీన్ పనితీరును నియంత్రిస్తుంది. నా ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ప్రతిదీ సవ్యంగా జరిగేలా చూసేందుకు ప్రయత్నిస్తున్నాను" అంటుందీ యువ శాస్త్రవేత్త. అనికా మొదటి నుంచి కరోనా వైరస్ లక్ష్యంగా పరిశోధనలు చేయలేదు. ఆమె ఈ ఏడాది ప్రారంభంలో సీజనల్ ఫ్లూను ఎదుర్కోవడం మీద పరిశోధనల్లో మునిగిపోయింది. అయితే కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన తరువాత ఆమె ప్రణాళిక ఒక్కసారిగా మారిపోయింది. తేలికగా ఒకరి నుంచి మరొకరికి సోకే ఈ వైరస్‌ను అడ్డుకునేందుకు శక్తిమంతమైన ఔషధం తీసుకురావాలనుకుంటోంది అనికా. ఆ ఉద్దేశంతోనే ఆమె పలు కంప్యూటర్ ప్రోగ్రామ్స్ సాయంతో సార్స్ కోవ్-2 వైరస్ ప్రొటీన్ మీద తాను రూపొందించిన పదార్థం ఎక్కడ అతుక్కుంటుందో తెలుసుకునేందుకు చాలా ప్రయత్నించింది. కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ తయారీ చేయడం కోసం, ప్రత్యేకంగా సార్స్‌కోవ్-2 వైరస్‌లోని స్పైక్ ప్రొటీన్ మీద అతుక్కొనే పదార్థాన్ని గుర్తించేందుకు అనికా 'ఇన్‌సిలికో' విధానాన్ని ఎంచుకుంది. దీంతో కొవిడ్-19కు చికిత్స సులభతరమవుతుంది. భవిష్యత్తులో మెడికల్ రీసెర్చర్, ప్రొఫెసర్ అవ్వాలనుకుంటున్న అనికాకు సైన్స్ మీద ఆసక్తి పెరగడానికి కారణం ఎవరో తెలుసా... వాళ్ల తాతయ్య. "నేను చిన్నగా ఉన్నప్పుడు మాతాతయ్య ప్రతిసారి నాకు సైన్స్‌కు సంబంధించిన విషయాలే చెబుతుండేవారు. ఆయన రసాయనశాస్త్రంలో ప్రొఫెసర్. దాంతో ఆవర్తనపట్టికలోని మూలకాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని గుర్తుపెట్టుకోవాలని నాకు పదేపదే చెప్పేవారు. అలా రోజులు గడిచే కొద్దీ నాకు సైన్స్ మీద ఇష్టం పెరిగింది. నా సైన్స్ ప్రాజెక్ట్‌కు మీడియా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం చూస్తుంటే కరోనా వైరస్ అంతమవ్వాలని అందరూ ఎంత బలంగా కోరకుంటున్నారో అర్థమవుతుంది. నేను కూడా అందరిలానే కోరకుంటున్నా. మనందరం తిరిగి మునుపటిలా జీవితాన్ని ఆస్వాదిస్తామని భావిస్తున్నా" అంటుంది అనికా.

# మునగాకు చేసే మేలు



### ఏంటో ఒకసారి చూద్దామా..!

మునక్కాయలతో చేసిన వంటకాలన్ని ఎంతో రుచిగా ఉంటాయి. రుచితోపాటు మునక్కాయల్లో ఆరోగ్యానికి కావాల్సిన ఎన్నో పోషకాలు కూడా ఉన్నాయి. అయితే, ఆ పోషకాలు మునక్కాయల్లో కంటే మునగాకులో ఇంకా ఎక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మునగాకును ఆకు కూరగానో, పప్పులో లేదంటే పచ్చడిగానో చేసుకుని తినడంవల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని చెబుతున్నారు. వర్షాకాలంలో మునగాకును ఎక్కువగా వాడటంవల్ల వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. అంతేగాక ఈ కాలంలో తరచుగా వచ్చే జలుబు, దగ్గులాంటి ఇబ్బందుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

పాలకూరతో పోలిస్తే మునగాకులో మూడు రెట్లు ఎక్కువగా ఇనుము ఉంటుంది. అరటిపండు కంటే ఏడు రెట్లు ఎక్కువగా మెగ్నీషియం లభిస్తుంది. పాలల్లో కంటే రెండు రెట్లు ఎక్కువగా ప్రొటీన్లు ఉంటాయి. ఈ ఇనుము, మెగ్నీషియం మనల్ని త్వరగా అలసటకు గురికాకుండా చేస్తుంది. మునగాకులో ఎక్కువగా ఉండే పీచువల్ల కాస్త తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల మునగాకును నిత్యం వాడటంవల్ల అతిగా తినడం అనే సమస్య తీరుతుంది. మునగలోని విటమిన్-ఎ చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. మునగాకులోని అమైనో ఆమ్లాలు ప్రొటీన్ ఉత్పత్తికి తోడ్పతాయి. ఈ ప్రొటీన్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. కడుపులోని పుండ్లు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. మునగాకులో ఉండే క్లోరోజనిక్ ఆమ్లం కొవ్వును కరిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సాయపడుతుంది.

# గింజలపై గీత రాసింది

బియ్యపు గింజలపై తాజ్‌మహల్, చార్మినార్ వంటి ఎన్నో కళాకృతులను చిత్రించడం మనకు తెలుసు. కానీ హైదరాబాద్‌కు చెందిన మైక్రో ఆర్టిస్ట్ రామగిరి సారిక ఏకంగా భగవద్గీతనే బియ్యపు గింజలపై రాసి రికార్డు సృష్టించింది. దీని కోసం వేల సంఖ్యలో బియ్యపు గింజలను వినియోగించింది. ఇంతవరకు ఎవరూ సృష్టించని కళాఖండాన్ని రూపొందించి తన ప్రతిభను ఘనంగా చాటుకుంది.




న్యాయ విద్య విద్యార్థిని అయిన సారికకు చిన్నప్పటీ నుంచి కళలంటే ఎంతో ఇష్టం. పాటలు పాడడం, వివిధ కళాకృతులు తయారు చేయడంలో ఎంతో మక్కువ చూపించేది. చిన్న చిన్న వస్తువులపై బొమ్మలు వేస్తుండేది. అది చూసి ఆమె తల్లితండ్రులు మురిసిపోయేవారు. కూతురిని ప్రోత్సహించారు. అంతేకాదు... సారిక రాగయుక్తంగా పాటలు కూడా పాడుతుంది. 2009లో లక్షమందితో కలిసి ఒకేసారి కీర్తనలు ఆలపించినందుకు గాను ఆమెకు 'గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కింది. అయితే గత నాలుగేళ్లుగా సారిక మైక్రో ఆర్ట్‌పై అధికంగా దృష్టి సారించింది. మొదట బియ్యపు గింజలపై ఇంగ్లిషు అక్షరాలు రాసి 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించింది. ఆ తరువాత మరికొన్ని కళాకృతులు గీయడం నేర్చుకుంది.

గత ఏడాది 'నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ' నుంచి జాతీయ అవార్డు కూడా అందుకుంది సారిక. అయినా ఆమెకు ఏదో వెలితి. ఇంకా గొప్పగా ఏదైనా చేయాలనే తపన. ఆ తపనలో నుంచి పుట్టిన ఆలోచనే బియ్యపు గింజలపై భగవద్గీత. అనుకున్నదే తడవుగా బియ్యంపై అక్షరాలు చెక్కడం మొదలుపెట్టింది. బియ్యపు గింజలపై భగవద్గీత... వినడానికి అద్భుతంగా ఉంది. కానీ వాటిపై అక్షరాలు రాయడమంటే సామాన్యం కాదు. మనసు లగ్నం చేసి పూర్తి ఏకాగ్రతతో పనిచేయాలి. రోజుల తరబడి శ్రమించాలి. ఒక్కో గింజపై అక్షరాలు రాసుకొంటూ పోవాలి. అయితే సారిక ఆ కష్టాన్ని ఎంతో ఇష్టంగా భావించింది. తన ఆశయం ముందు మిగతా ఇబ్బందులన్నీ ఆమెకు చిన్నవిగా కనిపించాయి. అన్నింటినీ అధిగమించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలిగింది సారిక. మైక్రో ఆర్టిస్టులకు నైపుణ్యం ఒక్కటే సరిపోదు. దానికి మించిన ఓర్పు కూడా ఉండాలి. "బియ్యపు గింజలపై భగవద్గీత రాయడానికి 150 గంటల సమయం పట్టింది. దీని కోసం 4042 బియ్యపు గింజలు ఉపయోగించాను. ఈ అద్భుతాన్ని సుసాధ్యం చేసినందుకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. నా కళకు మరింత పదును పెట్టి, మరిన్ని విభిన్నమైన కళాఖండాలు రూపొందించాలనుకొంటున్నాను. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో కూడా పేరు తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తా" అంటూ తన సంతోషాన్ని పంచుకుంది సారిక. మైక్రో ఆర్టిస్ట్‌గా సారిక ఇప్పటి వరకు రెండు వేలకు పైగా కళాకృతులను బియ్యపు గింజలపై చిత్రించింది.

# పరిష్కారం వెదికిన ఇంటర్ అమ్మాయి



కోవిడ్ -19 మహమ్మారి విజృంభణతో ప్రజల జీవితంలో మాస్క్ ఒక ముఖ్య భాగమైపోయింది. ఫేస్ మాస్క్ లేనిదే బయటికి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ముఖానికి వేసుకునే మాస్కులు కరోనా నుంచి రక్షణకు ఉపయోగపడుతున్నప్పటికీ వీటి అతి వినియోగం చెవిపై ఒత్తిడి, నొప్పికి దారి తీస్తుందని చాలా మంది నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ సమస్యకు చక్కటి పరిష్కారం చూపింది పశ్చిమ బెంగాల్లోని పూర్బా బర్ధమాన్ జిల్లాకు చెందిన దిగంటికా బోస్ అనే 17 ఏళ్ల అమ్మాయి. మేమరిలోని విద్యాసాగర్ స్మృతి విద్యామందిర్‌లో ఇంటర్ చదువుతున్న దిగంటికా బోస్.. ఫేస్ మాస్క్‌తో ఇబ్బందులు పడుతున్న వారందరికీ పరిష్కారం చూపడానికి వినూత్నమైన 'ఇయర్ ప్రెజర్ రిడక్షన్ టూల్'ను రూపొందించింది. ఇబ్బంది లేకుండా... ఆమె చేసిన కృషికి గాను డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం ఇగేటెడ్ మైండ్ చిల్డ్రన్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ అవార్డ్ - 2020ను అందుకుంది. ఈ ఇన్నోవేషన్ పై దిగంటికా బోస్ మాట్లాడుతూ.. "డాక్టర్లు, హెల్త్ వర్కర్లతో పాటు ఇతర అత్యవసర సిబ్బంది నోరు, ముక్కును ఎక్కువ సేపు ఫేస్ మాస్కుతో కప్పబడి ఉంచాల్సి వస్తుంది. ఇలా ఎక్కువ సేపు ఫేస్ మాస్కును వాడటం వల్ల చెవుల్లో ఒత్తిడి, నొప్పి తలెత్తుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్లాస్టిక్ వంటి సౌకర్యవంతమైన బోర్డు సహాయంతో ఇయర్ ప్రెజర్ రెడెక్షన్ టూల్‌ను రూపొందించాను" అంటుంది. ఇన్నోవేషన్ అవార్డ్‌లో భాగంగా నిర్వహించిన వార్షిక పోటీల్లో గెలిచిన తొమ్మిది మంది పిల్లలలో ఒకరైన దిగంటికా, ఈ గౌరవాన్ని అందుకోవడంతో చాలా సంతోషంగా ఉందని అంటుంది. "ఈ నూతన హెడ్ బ్యాండ్ చెవి పట్టీలను కలుపుతూ, వ్యక్తి తల వెనుక భాగంలో చుట్టడానికి వీలుగా ఉంటుంది" అని ఆమె తెలిపింది. దీనితో చెవులపై ఎటువంటి ఒత్తిడి ఉండదని, ప్రజలు ఇకపై చెవిపోటు వంటి అసౌకర్యాన్ని ఎదుర్కోరని అన్నది. అయితే, దిగంటిగా బోస్ 'ఇయర్ ప్రెజర్ టూల్'ను మాత్రమే కాకుండా ఇదివరకే కోవిడ్ - 19కు సంబంధించిన ఐదు ప్రత్యేక పరిశోధనలు, నమూనాలను తయారు చేసింది. దీనిలో భాగంగానే దిగంటికా ఏప్రిల్‌లో 'ఎయిర్ ప్రొవైడింగ్ అండ్ వైరస్ డిస్ట్రాయింగ్ మాస్క్'ను కూడా తయారుచేసింది. దీనికి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్), సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నుండి గుర్తింపు లభించింది. దిగంటికా ఇన్నోవేషన్‌పై ఆమె తండ్రి సుదీప్తా బోస్ మాట్లాడుతూ.. "నా కుమార్తె ఎప్పుడూ కొత్త కొత్త ఇన్నోవేషన్స్ చేయడానికి ఇష్టపడుతుంది. ఇన్నోవేషన్ అవార్డు పొందిన తన కుమార్తెను చూసి గర్వపడుతున్నాను"అని ఆయన అన్నారు.

# ఇలాంటి పార్ట్‌నర్స్ వద్దే వద్దు



ప్రేమ చాలా అందమైన ఫీలింగ్. దాన్ని మాటల్లో చెప్పడం చాలా కష్టం. మనం ఒకరి పనులు, అభిప్రాయాల్ని మెచ్చుకున్నప్పుడు.. నెమ్మదిగా వాళ్లపై మనకు ఇష్టం పెరుగుతూ పోతుంది. వాళ్లపై కొంచెం కొంచెంగా ఫీలింగ్స్ పెరిగి.. ప్రేమలో పడతాం. ఆ ప్రేమ మనసుకు ఓదార్పును ఇస్తుంది. హెల్దీ అట్మాస్ఫియర్‌ని క్రియేట్ చేస్తుంది. కాలంతో పాటు వాళ్లతో కలిసి ప్రయాణం చేసినప్పుడు ఆ వ్యక్తి తాలూకు ఊహించని మరో కోణం కూడా బయటపడుతుంది. అప్పుడు తెలుస్తుంది.. ఆ రిలేషన్‌షిప్‌కి రెడ్ సిగ్నల్ ఇవ్వాలా? లేక గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలా? అని. ప్రేమ పుట్టడం గొప్ప విషయం కాదు. కానీ, అది కలకాలం నిలవాలంటే.. ఇద్దరి మనసులూ కలవాలి. ఒక మనిషితో కలిసి కొన్నాళ్లు ట్రావెల్ చేస్తేగానీ, వాళ్లది ఎలాంటి ప్రేమో తెలియదు. ఆకర్షణలో అన్నీ మంచిగా అనిపించినా.. అది ప్రేమ కాదు అని అర్థం కావడానికి ఎక్కువ టైమ్ ఏం పట్టదు. ప్రేమ అనే లైన్‌లో కొన్ని మిస్టేక్స్ చేస్తే.. జీవితానికి ఎండ్‌కార్డ్ పడ్డట్టే. ప్రేమలో పడ్డా సరే.. ఒకవేళ ఈ ఐదు రకాల పార్ట్‌నర్స్‌ని రియలైజ్ అయ్యారు అంటే.. కచ్చితంగా మనం వాళ్లను దూరం పెట్టాల్సిందే. అంటే వీళ్లు మనకు సరైన జోడి కాదు అని అర్థం. ముందుగా రిలేషన్‌షిప్ పూల దారిలాగ కనిపించొచ్చు. ఒకరి గురించి మరొకరు కేర్‌గా ఉండొచ్చు. కొన్ని మర్చిపోలేని మూమెంట్స్‌ని ఎంజాయ్ చేయొచ్చు. కానీ, కొన్నాళ్లకు కోపం తాలూకు సమస్యలు తలెత్తుతాయి. చిన్న విషయానికే కోప్పడటం, బ్లేమ్‌గేమ్ స్టార్ట్ చేయడం లాంటివి పార్ట్‌నర్ మొదలుపెడితే.. ఒక్కొక్క సమస్య మన జీవితంలోకి క్యూ కడుతుంది. ఇలాంటి మనుషులు ఎమోషనల్‌గా మ్యానిప్యులేట్ చేస్తుంటారు. విసుగొచ్చి 'నేను నీతో ఉండలేను' అన్నప్పుడు ఎమోషనల్‌గా 'నేను చచ్చిపోతాను' అని బెదిరిస్తుంటారు వీళ్లు. అయితే, ఎక్కువ ఎమోషనల్ లేదా తక్కువ ఎమోషనల్ వ్యక్తులు అయ్యుంటారు. ఇలాంటి లక్షణాలు ఉన్న పార్ట్‌నర్‌కి దూరమవ్వడం మంచి నిర్ణయమే అవుతుంది. 'ఐ లవ్ యూ' అని డైలీ చెప్తూనే ఉంటారు. కానీ, వాళ్లు చేసే పనుల్లో మాత్రం ఆ ప్రేమ కనిపించదు. ఇలాంటి వ్యక్తుల గురించి క్లియర్‌గా తెలుసుకోవాలి. రిలేషన్‌షిప్‌లో కేవలం ప్రేమ అనే పదాన్నే కాదు. నమ్మకం, సపోర్ట్, అండర్‌స్టాండింగ్ లాంటి విషయాల్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మనకు సాయం అవసరం ఉందని తెలిసి కూడా అర్థం చేసుకోకుండా, ఇతర విషయాలతో బిజీగా ఉండే పార్ట్‌నర్‌ని. రిలేషన్‌షిప్‌లో బ్యాడ్ సైన్‌గానే భావించాలి. మనతో కాకుండా రోజూ వాళ్ల ఫ్రెండ్స్‌తో, ఇతరులతో ఎక్కువ టైమ్ స్పెండ్ చేస్తున్నారు అంటే, వాళ్లను వదిలేసే టైమ్ వచ్చిందనే అర్థం. ఏ విషయంలోనైనా సరే.. పార్ట్‌నర్ ప్రతిసారి మనల్ని అర్థం చేసుకోనట్టు అనిపిస్తుంది అంటే.. వాళ్లు ఎప్పుడూ వాళ్ల గురించి వాళ్లే ఆలోచించుకుంటున్నారని అర్థం. ఇలా సెల్ఫిష్‌గా ఉండేవాళ్ల వల్ల రిలేషన్‌షిప్ నెగెటివ్ టర్న్ తీసుకుంటుంది. రిలేషన్‌షిప్‌లో ఇద్దరి కంట్రిబ్యూషన్ సమానంగా ఉండాలి. అప్పుడే అది బంధానికి గట్టి పునాదులు వేస్తుంది.

## చేబ్రోలు మండలంలో లాంగ్ ఫామ్ శాస్త్రవేత్త పర్యటన



చేబ్రోలు (ప్రజా పాలన) : ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ముంపుకు గురైన పంటపొలాలను లాంఫావ్ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ వారు చేబ్రోలు మండలంలోని పాత రెడ్డిపాలెం, శుద్ధపల్లి గ్రామాలలో పర్యటించే వరి, మిరప పైరు లను పరిశీలించారు ప్రస్తుతం వరి పైరు అంకురం ఏర్పడు దశలో ఉండదని ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పైరు లో ఆకుముడత పురుగు ఎక్కువగా ఉన్నదని దీని నివారణకు " ఫ్లూ బెండ మైడ్( ఫెమ్ ) ఎకరానికి నాలుగు మిల్లీలీటర్లు, లేదా టకూమీ ఎకరానికి 100 గ్రాములు పిచికారి చేయాలని సూచించారు. ముంపుకు గురైన మిరప పొలాల్లో నీటిని తీసివేసి అంతర సేద్యం చేసి "ఇ " కలుపు ను తొలగించడమే కాక నేల త్వరగా ఆరేవిదంగా చెయ్యాలి మల్టీ కే(13.0.45) లేదా పాలీ ఫీడ్(19.19.19) పది గ్రాములు లేటర్ నీటికీ చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీమతి శేష మహాలక్ష్మి, మనోజ్ కుమార్, వ్యవసాయ సంచాలకులు తిరుమల దేవి, ఏవో సంధ్యారాణి, ఏ ఈ ఓ సునీత, వి ఏ ఏ లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభినందన సభ



చేబ్రోలు (ప్రజాపాలన) : మండల కేంద్రమైన చేబ్రోలు వరిమి సత్యనారాయణ కళ్యాణ మండపంలో బీసీల అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు ఈ సభకు కుర్ర పాములు (మాజీ సర్పంచ్ నారాకోడూరు) అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరులో బీసీ డిక్లరేషన్ సభ నిర్వహించినప్పుడు బీసీలకు ఇచ్చిన హామీలను సీఎం జగన్మోహన్ రెడ్డి నెరవేర్చాలని అందులో భాగంగానే రాష్ట్ర జనాభాలో సగమైన బీసీలకు 139 కులాలకు గాను 56 కార్పొరేషన్ లను ఏర్పాటు చేసిపార్టీకి కష్ట పడిన వారిని, నమ్మకస్తు లను చైర్మన్లు గాను డైరెక్టర్లుగా గాను నియమించారని, గత ప్రభుత్వం కంటే భిన్నంగా బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, బీసీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు అందులో భాగంగానే షేక్ చైర్మన్ పదవిని పొన్నూరు నియోజకవర్గానికి చెందిన షేక్ యాసీన్ కు, నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన నాగమణి అనే మహిళకు డైరెక్టర్ పదవి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ఆళ్ల శ్రీ రామిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గైరుబోయిన వేణుగోపాల్, షేక్ యాసిన్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో జాయింట్ కలెక్టర్ ప్రశాంతి సుడిగాలి పర్యటన

### కోవిడ్ నిబంధనలు అమలు తీరుపై మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం



సత్తెనపల్లి (ప్రజాపాలన) : పట్టణంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక మెయిన్ రోడ్, ఐదు లాంతర్ల సెంటర్, మార్కెట్, బస్టాండ్ ప్రాంతాలు, వ్యాపార కూడళ్ళలో కోవిడ్ నియంత్రణ ప్రవర్తనా అమలు తీరును ఆమె పరిశీలించారు. వ్యాపారులు, వినియోగదారులు మాస్కులు ధరించకుండా, భౌతిక దూరం పాటించకుండా ఉండటం గమనించిన ఆమె మునిసిపల్ కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. సత్తెనపల్లి మున్సిపాలిటీలో కోవిడ్ నిబంధనలు గట్టిగా అమలు చేయాలని కమిషనర్ కు సూచించారు. రేపటి నుండి సానిటరీ ఇన్స్పెక్టర్ కు వాహనం ఇచ్చి ప్రతి రోడ్డులోని షాపులు మరియు తోపుడు బండ్ల అమ్మకందార్లు, కొనుగోలు దార్లు మాస్కులు ధరించేలా చూడాలన్నారు. ప్రతి షాపులోను "మాస్కు లేనిదే ప్రవేశం లేదు" అనే పోస్టర్లను పెద్దగా కనిపించేలా పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ పి.శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్రీమతి రమణకుమారి, పోలిస్ సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు



నరసరావుపేట (ప్రజాపాలన) : ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో కని విని ఎరుగని రీతిలో 56 బీసీ కార్పొరేషన్లను ఏర్పాటుచేసి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో 4 బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పదవులులో నియమించడంలో కృషి చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించిన, బీసీలు ఇప్పటికీ ,ఎప్పటికీ వైస్సార్సీపీ వెంటే ఉంటామని మరియు నాడు వైయస్ ఆర్ ,నేడు జగన్మోహన్ రెడ్డి బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చారని తెలియజేసారు.అదే స్థాయిలో నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బీసీ లను తన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని ప్రతి ఒక్క నాయకున్ని పేరు పెట్టి పిలిచే నాయకుడని, అతి త్వరలో మంత్రి పదవిని అధిష్టిస్తారని ఆశిస్తున్నామని తెలియజేసిన నూతనంగా ఎన్నికైన బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, బీసీ నాయకులు, బీసీ సంఘీయులు పాల్గొన్నారు.

# కరోనా వ్యాధి మళ్లీ విజృంభిస్తోంది.. యస్ఎంయస్ పాటించండి

### రవాణా సంఘాల ప్రతినిధులతో కలెక్టరు ఇంతియాజ్



విజయవాడ (ప్రజాపాలన) : మళ్లీ కోవిడ్ విజృంభిస్తోన్న దృష్ట్యా రవాణా సిబ్బంది తప్పనిసరిగా శానిటైజేషన్, మాస్క్ వాడాలని,సామాజిక దూరం (ఎస్ఎమ్ఎస్) పాటించాలని జిల్లా కలెక్టరు ఏ.యండి. అంతియాజ్ కోరా రు.గురువారం స్థానిక కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్ టీసీ,లారీ అసోసియేషన్, ఆటో, టాక్సీఅసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మార్చి నె ల న్నునుండిలాక్ డౌన్లు, కంటైన్ మెంట్లు వంటి నిబం ధనలతో ప్రజలను కట్టడి చేసామన్నారు. దీంతో కరో నా వైరసన్నుపూర్తిగా నిరోధించగలుగుతామని భావిం చావున్నారు. అయితే కరోనా వైరస్ తగ్గినట్లే తగ్గి మ ళ్లీ విజృంభణఆరంభించిందన్నారు. ఇందుకోసం రవాణా సంస్థల జీవనోపాధి కూడా చెబ్బుతినకుండా నిబంధనలు పాటించాలనికలెక్టరు గుర్తు చేసారు. వా హనంలో తరచూ ముట్టుకునే స్టీరింగ్, డోర్ హాండిల్స్, తదితర పరికరాలన్నీసోడియం, హైపోక్లో రైడ్ ద్రావణంతో శుభ్రపరుచుకోవాలన్నారు. వాహనంలో ప్రయాణీకులు ఎక్కక ముందుమాస్క్ ధరించాలని ఖచ్చితంగా చెప్పాలన్నారు. ఆతర్వాతడ్రైవర్ వెనుక వైపున చేతులను శుభ్రపరుచుకునేశానిటైజర్ కూడా పెట్టాలన్నారు. వైరస్ దగ్గు మరియు కుమ్ములవలన ఇతరులకు కూడా వ్యాపిస్తుందని కలెక్టరుచెప్పారు. లారీ డ్రైవర్లు ఆన్ లోడింగ్ సమయం నందు ఆఫీస్ లోఎక్కువుతుంది.జనంఒకేసారిప్రవేశించరాదన్నారు. లారీలలో పాసింజర్లను ఎక్కించుకోవద్దని కలెక్టరు సూచించారు. అలాగే డ్రైవర్లకుఉమ్మి బయటకు వే యవద్దని సలహా ఇచ్చారు. జిల్లాలో 16 లక్షల వాహ నాలు ఉన్నాయని అందులో 67 వేలఆటోలు ఉన్నా యన్నారు. ఆటోకార్మికులు కూడా ప్రయాణీకులను కిక్కిరిసి ఎక్కించవద్దని నచ్చజెప్పారు.వ్యాక్సిన్ వచ్చి అది అందరికీ చేరేదాకా ఈ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేసారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టరు డా. 3. మాధవిలత, డిప్యూటి ట్రా న్స్ పోర్టు కమిషనరు యం. పురేంద్ర, ఆర్టీఓ రాంప్రసా ద్,డియం హెచ్ ఓ డా. యం. సుహాసినీ, ఆర్ టి సి డిప్యూటి సిటీయం సత్యనారాయణ, లారీ, ఆటో, బస్సు, టార్సీ,క్యాప్ అన్నీ రవాణా సంఘాల ఆపోషియే షన్ల ప్రతినిధులు హాజరయ్యారు.

## దళిత, గిరిజనుల అభ్యున్నతి కోసం కృషి చేసిన యస్.ఆర్ శంకరన్ కు ఘన నివాళి



చిలకలూరిపేట (ప్రజాపాలన) : తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు జిల్లా సిరిగలత్తూరూ గ్రామంలో ఎస్.ఆర్.శంకరన్ జన్మించారని దళిత చైతన్య స్రవంతి,బహుజన సమాజ్ వాది పార్టీ , మాల మహానాడు,ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. దళిత చైతన్య స్రవంతి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో ఆయన విద్యాభ్యాసం పూర్తి చేసుకొని మధురై లోని కళాశాలలో కామర్స్ లెక్చరర్ గా పని చేశారని ఆ తరువాత 1957 వ సంవత్సరం బాచ్ లో ఐఏఎస్ గా నెల్లూరు జిల్లా వచ్చారని నిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేశారన్నారు. ఆ తదుపరి సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా, త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేసి తన నిజాయితీ చాటుకున్న మహోన్నత వ్యక్తి అని నాయకులు కొనియాడారు. దళిత, గిరిజన ప్రజలు అభివృద్ధి చెందితే దేశం బాగుపడుతుందని, వారికి అక్షరాభ్యాసం ముఖ్యమని ఆయా ప్రభుత్వాలకు తెలియజేసిన వ్యక్తి శంకరన్ అని నాయకులు పేర్కొన్నారు.దళిత, గిరిజన హత్యాచార నిరోధక చట్టాల పైన ప్రభుత్వాలకు మార్గదర్శకాలు అందించారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో పయనించిన వ్యక్తిని స్మరించుకోవడం చాలా సంతోషకరం అన్నారు. అహర్నిశలు ప్రజల సంక్షేమం కోసం పాటు పడిన వ్యక్తి అని ఈ తరం యువత గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమనికి ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమం లో దళిత చైతన్య స్రవంతి అధ్యక్షులు,బహుజన సమాజ్ వాదీ పార్టీ కన్వీనర్ న్యాయవాది, నల్లపుకోటేశ్వరరావు, మాల మహానాడు అధ్యక్షులు యడ్ల సురేష్,ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక నాయకులు బి.శ్రీను నాయక్ దళిత చైతన్య స్రవంతి సభ్యులు బురదగుంట ప్రసన్నకుమార్, అన్నలదాసు బుల్లి, యడ్ల వినీల్,బత్తుల విక్రమ్, కుదారి సోను, మాలమహానాడు కమిటీ సభ్యులు కొప్పుల బాబురావు, పిల్లీ డేవిడ్, పంబ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఏసురత్నంని మర్యాదపూర్వకంగా కలిసిన బత్తుల రామస్వామి

రాజుపాలెం (ప్రజాపాలన) : మండలానికి చెందిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బత్తుల రామస్వామి గురువారం వడ్డెర్ల ఆశా కిరణం, ఆసియాలోనే అతి పెద్దదైన గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్, మరియు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రగిరి ఏసురత్నం గారిని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి ఏసురత్నం గారికి శాలువా తో సత్కరించి, బొకే ఇవ్వడం జరిగింది, అదేవిధంగా బత్తుల రామస్వామిని కూడా ఏసురత్నం శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా చంద్రగిరి యేసురత్నం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల పక్షపాతి అని, 56 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి బీసీలకు పెద్దపీట వేశారని, కావున బీసీలు మొత్తం జగన్ వెంటే ఉంటారని తెలిపారు, అదేవిధంగా బత్తుల రామస్వామి ని వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇతను గతంలో అనేక పదవులు చేసి ఉన్నాడని, మా వడ్డెర కులంలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తిని, ఇలాంటి పదవులు ఇవ్వడం వలన మా వడ్డెర్ల కు ఇంకా మేలు చేస్తాడని తెలిపారు, అదేవిధంగా బత్తుల రామస్వామి మాట్లాడుతూ మిర్చి యార్డ్ చైర్మన్, వడ్డెర కులానికి పెద్ద దిక్కు అయిన చంద్రగిరి ఏసురత్నం గతంలో ఏ కార్యక్రమం ఉన్నా పిలవగానే వచ్చేవారిని, వడ్డెర్ల కు అండగా ఉండే వారని, అతని సేవలు మరువలేనివని తెలిపారు, నాకు ఈ పదవి రావటానికి సార్ కూడా కృషి చేశారని, అతని మేలు మరువలేనని కొనియాడారు.

## సచివాలయ సిబ్బందికి "ఇయర్ ప్లాన్" పై అవగాహన : లేబర్ బడ్జెట్ ఏర్పాటుకు సూచనలు



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలకేంద్రములోని వెలుగు మీటింగ్ హాలులో గురువారం ఉదయం ఎం. పి.డి. ఓ. వెంకటేశ్వర్లు ఆద్యర్యంలో మండలం లోని అన్ని గ్రామాలకు చెందిన సచివాలయ సిబ్బందికి, ఉపాధి హామీ సెక్షన్లనుకు సంబంధించిన అన్నీ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.2021-22సంవత్సరంనకు సంబంధించిన వర్క్ ప్లానింగును ఏర్పాటుచేయుటలో భాగంగా వి.ఎ. ఎ. లకు,ఉద్యాన శాఖ అధికారులకు,ఆక్వాకల్చేర్ అధికారులకు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పథకం అమలు చేయడం కోసం రైతుల కు అవసరమైన వ్యవసాయరంగంఅభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించాలని కోరడం జరిగింది. ఉపాధి హామీ కార్మికులకు వంద రోజుల పనిదినాలు కల్పించేవిధముగా లేబర్ బడ్జెట్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వడం జరిగింది.ఉపాధి హామీ ముఖ్య ఉద్దేశాలు, మనం చేరుకోవాల్సిన లక్ష్యాలను గురించి సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అన్నిగ్రామాల పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సెక్షన్ అధికారులు, ఏ. పి. ఓ.లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,పలుగ్రామాలవ్యవసాయ శాఖసహాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం

వేటపాలెం (ప్రజాపాలన) : స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణరావు మాట్లాడుతూ తమ కళాశాల కు 2020-21 సంవత్సరానికి బి టెక్ లో కొత్త కోర్స్ లు మంజూరు అయ్యాయన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కు సంభందించిన ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ మిషైన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే ఈ రెండు కొత్త కోర్సులు భవిష్యత్తు లో ప్రాధాన్యత కలిగి విరివిగా ఉద్యోగ అవకాశాలు కలిగే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆటో మొబైల్ రంగంలో కార్ల తయారీ లో ఏఐ బేస్డ్ సాఫ్ట్ వేర్ నే ఎక్కువగా ఉపయోగిస్తున్నారన్నారు. అక్టోబర్ 23 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం అవుతున్న సందర్భంగా పేరెంట్స్ కమిటీ సభ్యులు నూతన అడ్మిషన్లలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కళాశాల కరస్పా%శీ%డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్, మేనేజర్ రమణమూర్తి, వివిధ విభాగ అధిపతులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.


ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# నష్టపోయిన రైతులకు రూ. 25 వేలు తక్షణ సాయం అందించాలి




**ఏ.పి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రనాథ్‌బెనర్జీ**

ఘంటశాల (ప్రజాపాలన) : ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులకు వెంటనే రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలనీ ఏ.పి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్‌బెనర్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శ్రీకాకుళం కరకట్టరహదారిపై సి.పి.ఐ. రైతుల సంఘం నాయకులు, రైతులు నిరసన తెలుపుతూ వరదలలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలనీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏ.పి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రనాథ్‌బెనర్జీ మాట్లాడుతూ అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు, ఉద్యాన, వాణిజ్య పంటలకు రూ. 50 వేలు ఇవ్వాలనీ, పంట నష్టం అంచనా వేయటంలో వాస్తవ సాగుదార్లను గుర్తించాలనీ, ఈ ఖరీఫ్ సీజన్‌లో తీసుకున్న ఋణాలు రైతులకు, కౌలురైతులకు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలనీ, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవటానికి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నూరు శాతం ఉచితంగా ఇవ్వాలనీ, ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే జి.ఓను రద్దు చేయాలనీ, కేంద్రప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన 3 వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలనీ, భారీ వర్షాలకు వరదలకు కోతకు గురైన మేట వేసిన పంటభూములను ఉపాధిహామీ పథకం ద్వారా బాగుచేయాలనీ ఏ.పి. రైతు సంఘం తరుపున ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం శ్రీకాకుళం పంచాయితీ కార్యదర్శి జయలక్ష్మీకి డిప్యూటీ తహశీల్దార్. వై. మల్లేశ్వరరావుకు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను సి.పి.ఐ. నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు గుత్తికొండ రామారావు, నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు గొరిపర్తి రామారావు, మాలెంపాటి కోటేశ్వరరావు, కోడి శ్రీనివాసరావు, నియోజరవర్గ కౌన్సిల్‌సభ్యులు సూరపనేని వెంకటేశ్వరరావు అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు కోడి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# సిక్స్ ఫీట్ కటౌట్ ఆడియో సాంగ్‌ను విడుదల చేసిన మంత్రి కొడాలి నాని



- ♦ అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు
- ♦ గజమాలతో సత్కరించిన బాబ్జి యువసేన

గుడివాడ, అక్టోబర్ 22 (ప్రజాపాలన) : రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పుట్టినరోజును దృష్టిలో పెట్టుకుని బాబ్జి యువసేన సిక్స్ ఫీట్ కటౌట్ ఆడియో సాంగ్‌ను రూపొందించింది. ఈ సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమానికి బాబ్జి యువసేన సభ్యులు ప్రత్యేకంగా ఒక వీడియోను కూడా తయారు చేశారు. మంత్రి కొడాలి నాని రాజకీయ జీవితంలో ముఖ్యమైన ఘట్టాలతో కూడిన ఈ వీడియో దృశ్యాలను అభిమానులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రత్యేకంగా స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఆడియో సాంగ్‌ను విడుదల చేసేందుకు భారీ స్టేజ్‌ను నిర్మించారు. అలాగే డీజే సౌండ్‌లతో హోరెత్తించారు. బుధవారం రాత్రి 12గంటల ప్రాంతంలో వందలాది మంది అభిమానుల సమక్షంలో మంత్రి కొడాలి నాని తనపై రూపొందించిన సిక్స్ ఫీట్ కటౌట్ ఆడియోను లాంచ్ చేశారు. ఆడియో సాంగ్‌ను డీజేలో వింటూ స్క్రీన్‌పై పాటకు తగ్గట్టుగా కూర్చిన వీడియోను మంత్రి కొడాలి నాని ఎంతో ఆసక్తితో వీక్షించారు. అభిమానులకు ఆడియో సీడీలను అందజేశారు. అనంతరం మంత్రి కొడాలి నాని పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. మంత్రి కొడాలి నాని, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ అడపా బాబ్జిలను బాబ్జి యువసేన సభ్యులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా మంత్రి కొడాలి నాని తన పుట్టినరోజును పురస్కరించుకుని ప్రతి ఏటా మాదిరిగా రాత్రి 12గంటలకు వైసీపీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకోవాలని మంత్రి కొడాలి నాని నిర్ణయించారు. బొకేలు, పూలదండలు, శాలువాలు, స్వీట్లు తీసుకుని రావద్దంటూ అభిమానులకు సూచించారు. ఈ సూచనను అనేక మంది అభిమానులు పాటించడం పట్ల మంత్రి కొడాలి నాని కృతజ్ఞతలు తెలిపారు. ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ముగిసిన వెంటనే అభిమానులంతా ఒక్కసారిగా మంత్రి కొడాలి నానితో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాలడుగు రాంప్రసాద్, మట్టా జాన్‌విక్టర్, మెరుగుమాల కాళి, లోయ రాజేష్, పెద్ది కిషోర్, డాల్గా, పుల్లేటికుర్తి వినయ్, ప్రముఖులు పంచకర్ల వెంకట్, తోట శివాజి, మాచిరాజు, బాబ్జి యువసేన, బాబ్జి నేత సభ్యులు అద్దేపల్లి పురుషోత్తం, అద్దేపల్లి హరిహరప్రసాద్, డీవీఎస్ శ్యామ్‌కుమార్, నరసయ్య, గుళ్ళపల్లి శ్రీను, ధనాల బుజ్జి, కగ్గా దుర్గారావు, ఆనంద్, కే కిరణ్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా మంత్రి కొడాలి నాని పుట్టినరోజు వేడుకలు



గుడివాడ, అక్టోబర్ 22 (ప్రజాపాలన) : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోలాహలం నడుమ రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున అధికార, అనధికార ప్రముఖులు, పార్టీ శ్రేణులు విచ్చేసి మంత్రి కొడాలి నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తదితరులు మంత్రి కొడాలి నానికి పుష్పగుచ్ఛాలను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అధికార భాషా సంఘం చైర్మన్ పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామ ప్రముఖుడు గాదిరెడ్డి రామలింగారెడ్డి తదితరులు మంత్రి కొడాలి నానిని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. ముందుగా మంత్రి కొడాలి నాని తన నివాసానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ కలిశారు. పుట్టినరోజు శుభాకాంక్షలను అందుకున్న అనంతరం స్థానిక శరత్ థియేటర్లోని వైసీపీ కార్యాలయానికి బయలుదేరి వెళ్ళారు. అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. ముఖ్యంగా యువత మంత్రి కొడాలి నానితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎంతో ఆసక్తిని కనబర్చారు. మంత్రి కొడాలి నాని స్వయంగా సెల్ఫీలు తీస్తూ అభిమానులను ఉత్సాహపర్చారు. ఎంతో నిరాడంబరంగా జరిగిన ఈ పుట్టినరోజు వేడుకలకు మాత్రం వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంత్రి కొడాలి నాని అభిమానులు తరలిరావడంతో వైసీపీ కార్యాలయం జనసంద్రాన్ని తలపించింది. ముందు రోజు నుండే పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా మంత్రి కొడాలి నాని ఫ్లెక్సీలే కన్పించాయి. ఈసారి యువకులు పెద్దఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేసి మంత్రి కొడాలి నానిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.


ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ అడపా బాబ్జి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఏరియా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, వైసీపీ నేతలు గాదిరెడ్డి రామలింగారెడ్డి, పాలడుగు రాంప్రసాద్, వల్లూరుపల్లి సుధాకర్, గిరి బాబాయ్, పాలేటి చంటి, కొంకితల ఆంజనేయప్రసాద్, లోయ వరాలు, డొక్కు రాంబాబు, ఎల్‌వీఆర్, మెరుగుమాల కాళి, దారం నరసింహం, యార్లగడ్డ సత్యభూషణ్, గుత్తా నాని, పుల్లేటికుర్తి వినయ్, చుండి బాబి, తోట రాజేష్, టీ రమణకుమార్, జోగా కిషోర్, మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, ఉయ్యూరుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పుప్పాల కిషోర్, ఆర్ఎంపీల సంఘం నేత సాగిరాజు ఉదయభాస్కరరాజు, ఎన్జీవోల అసోసియేషన్ గుడివాడ తాలూకా యూనిట్ అధ్యక్షుడు షేక్ ఫరీద్‌భాషా, కార్యదర్శి జీ రాజేంద్రప్రసాద్, అంజుమన్ అధ్యక్షుడు రహమతుల్లా షరీఫ్, వైసీపీ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, మైనార్టీ నేతలు సయ్యద్ బాజీ, షేక్ సయ్యద్, షేక్ సైదులు, గఫారీ, రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు పెదమల్లు సత్యనారాయణ, మేరుగు మోజెస్, వైసీపీ నందివాడ మండల అధ్యక్షుడు పెయ్యల ఆదాం, మాజీ సర్పంచ్ బేతపూడి నవరత్నరాజు, నాయకులు దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, కొండపల్లి కుమార్‌రెడ్డి, నెరుసు శ్రీను, తోట నాగరాజు, కందుల నాగరాజు, రాజులపాటి చంద్రశేఖర్, పెద్దిబోయిన సురేష్, కుదరవల్లి దిలీప్, మొండ్రు వెంకటేశ్వరరావు, చింతాడ నాగూర్, రంగారావు, రాంబాబు, భాస్కరరెడ్డి, సుబ్బారెడ్డి, వైసీపీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, శాయన నాగబాబు, నగుళ్ళ సత్యనారాయణ, వైసీపీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు శాయన రవికుమార్, నాయకులు అల్లూరి ఆంజనేయులు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత, న్యాయవాది శీరం వెంకట సుబ్బారావు, ఏఎస్పీ మోకా సత్తిబాబు, గుడివాడ డీఎస్పీ ఎన్ సత్యానందం, వన్‌టౌన్ సీఐ గోవిందరాజు, డ్వామా పీడీ గోర్జి సూర్యనారాయణ, లీగల్ మెట్రాలజీ డిప్యూటి కంట్రోలర్ ఏ కృష్ణచైతన్య, ఇన్స్‌పెక్టర్ టీ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్‌యు భానుప్రసాద్, గుడివాడ ఆర్డీవో జీ శ్రీనుకుమార్, మండల తహసీల్దార్ శ్రీనివాస్, సీడీపీవో ఎం సముద్రవేణి, ఎండీవో ఏ వెంకటరమణ, ఎక్సైజ్ సీఐ గోపాలకృష్ణ, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు మాదాసు వెంకట లక్ష్మీకుమారి, డీఎస్‌వో మోహనరావు, ఏఎస్‌వో విలియమ్స్, మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్‌కుమార్, ఈఈ ప్రవీణ్, అగ్నిమాపక శాఖ ఏడీఎఫ్ జే ఆంజనేయులు, సినీ హీరో జొన్నలగడ్డ హరికృష్ణ, దర్శక, నిర్మాత జొన్నలగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొడాలి నానికి పుట్టినరోజు సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనం : పవిత్ర ఖర్జూరను అందజేసిన ముస్లిం మైనార్టీ నేతలు



గుడివాడ, అక్టోబర్ 22 (ప్రజాపాలన) : రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో వేద పండితులు ఆశీర్వచనాన్ని అందజేశారు. మంత్రి కొడాలి నాని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, రాజకీయాల్లో మరింతగా రాణించి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆశీర్వదించారు. ప్రముఖ వేద పండితులు శ్రీమాన్ వేదాంతం అప్పలాచార్యులు, మురళి వేద మంత్రోచ్ఛారణల నడుమ మంత్రి కొడాలి నానిని శ్రీభీమేశ్వర స్వామి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కే సురేష్‌బాబు మంత్రి కొడాలి నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గుడ్లవల్లేరు మండలం వేమవరంలో వేంచేసి ఉన్న శ్రీకొండాలమ్మ దేవస్థానం అర్చకులు మంత్రి కొడాలి నానికి అమ్మవారు దివ్య మంగళాశాసనాలతో ఆశీర్వచనాన్ని అందించారు. ముందుగా అమ్మవారి రక్షాకంకణాన్ని మంత్రి కొడాలి నానికి కట్టి, ప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి శేషవస్త్రాలతో మంత్రి కొడాలి నానిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ముస్లిం మైనార్టీ నేతలు సాంప్రదాయబద్ధంగా మంత్రి కొడాలి నానిని తుమాల్‌తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖర్జూరను అందజేసి మంత్రి కొడాలి నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షుడు రహమతుల్లా షరీఫ్, మైనార్టీ నేతలు షేక్ బాజీ, సయ్యద్ గఫార్, సయ్యద్ బాజీ, షేక్ సయ్యద్, షేక్ సైదులు, గఫారీ తదితరులు పాల్గొన్నారు.

# వాసంశెట్టి సంకల్పంకు-వానపల్లి చేయూత' నిరుపేద విద్యార్థులకు ఊరట'!



విశాఖపట్నం (ప్రజాపాలన) : యువ శాస్త్రవేత్త వాసంశెట్టి శ్రీనివాస్ రావుకి అగ్నిప్రమాదంలో చేతి వేళ్ళు పోయిన, శరీరంలో కొంత భాగం కాలిన గాయాలను సైతం లెక్క చేయకుండా ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయము సైకాలజీ విభాగంలో పరిశోధనలు చేయాలన్న సంకల్పంతో ఉన్నాడు, శ్రీనివాస్ సంకల్పానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతో సాయిపూజా పౌండేషన్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జీవిఎంసీ మాజీ కార్పోరేటర్ వానపల్లి రవికుమార్ దయార్ధ హృదయంతో చేయూత నిచ్చేందుకు ముందుకు వచ్చారు, శ్రీనివాస్కు నిలువనీడ లేదు, చిన్న వాల్తేరులో పనిచేస్తున్న ఓ సెక్యూరిటీ వద్ద ఆశ్రయం పొందిన శ్రీనివాస్ అక్కడి నుంచే తన పరిశోధనలకు రూపకల్పన చుట్టాడు, శ్రీనివాస్నకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు, అలాగే జీవిఎంసీ 31వ వార్డు పరిదిలోని డాబాగార్డెన్సులో నివసిస్తున్న 25 నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు "సాయి విద్యా జ్యోతి"అనే తన స్వచ్ఛంద పథకం కింద పుస్తకాలను వితరణ చేస్తున్న సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ(టీడీపి)నాయకులు,జీవిఎంసీ మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకానికి వేలంపాట నిర్వహణ



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలం లోని చెమిడిదిపాడు గ్రామంలో వున్న చిన్న చెరువులో చేపలను పెంచుకొని పట్టి అమ్ముకో నే హక్కులకుగాను లీజుకు ఇచ్చుటకుగాను మత్స్యశాఖ వారు నిర్ణయించిన ప్రకారంఈ రోజుగ్రామసచివాలయంపరిధిలో పాట పెట్టడం జరిగింది. మత్స్యశాఖ వారు 6904 రూపాయలుగా నిర్ణయించగా, వేలంపాటలో 11,100 రూపాయలకు సదరువ్యక్తి చిత్తూరు మాల్యాద్రి సన్ఆఫ్ మాలకొండయ్య పాటపాడి హక్కులు పొందారు. ఈ రోజునుంచి సదరువ్యక్తికి పూర్తిగా చెరువులో చేపలు పెంచి పట్టుకొనే లీజుహక్కులను పొందినట్లు ఈ సంధర్భంగా గ్రామస్తుల ముందు ఎం. పి. డి. ఓ.వెంకటేశ్వర్లు తీర్మానం చేయుట జరిగింది.

# నరసాపురంలో కరోన నిర్ధారణ పరీక్షలు

**వైద్యాదికారుడు మారుతిరావు**



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలంలోని నరసాపురం గ్రామంలో గురువారం గ్రామస్తులకు కరోన నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో 40మందికి కరోన శాంపిల్స్ తీశారు. అందులో 37మందికి వి.ఆర్.డి. ఎల్. శాంపిల్స్ తీశారు. వీటిని పరీక్షల నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి పంపుతున్నట్లు తెలిపారు.ముగ్గురికి రాపిడ్ ఆంటీజేన్ పరీక్షలు చేయగా నెగెటివ్ వచ్చినట్లు వైద్యాధికారుడు మారుతి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మారుతి రావుతోపాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చెమిడిదిపాడు అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ



**ఎం. పి. డి. ఓ.వెంకటేశ్వర్లు**

గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలం లోని చెమిడిదిపాడుగ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలను ఎం. పి. డి. ఓ.వెంకటేశ్వర్లు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు పరిశీలించారు. పిల్లల సంరక్షణకు ప్రభుత్వం విడుదల చేస్తున్న పోషకాహారం డిస్ట్రిబ్యూషన్ గురించి విచారించారు. అంగన్వాడీ కేంద్రపరిధిలోని చిన్నారుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రెండు కేంద్రాలు కూడ తనిఖీ చేశారు.

# బీసీలకు కులాల వారీగా కార్పొరేషన్ ఏర్పాటు



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు కులాల వారీగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇది అనుగుణంగా మన సగర(ఉప్పర) కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్పొరేషన్లో మన విశాఖ జిల్లా తరపున గుర్రం రాజేష్ కుమార్ ని డైరెక్టర్గా నియమించడం జరిగింది. కావున మన సగర కులానికి ముఖ్యమంత్రిగారు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది దీనికి కృతజ్ఞతగా విశాఖ జిల్లా గుడివాడ అప్పన్న కాలనీ గ్రామంలో మన కుల యుగపురుషుడు భగీరథ మహర్షి కి మరియు బీసీ కులాల కోసం పోరాటం చేసిన జ్యోతిరావు పూలే అదేవిధంగా వైయస్సార్ ఆర్ మరియు సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయుటకు నిర్ణయించటం జరిగింది ముఖ్యఅతిథిగా తిప్పల దేవన్ రెడ్డి గారు గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ పల్ల చిన్న తల్లి గాజువాక వై ఎస్ ఆర్ సి పి మహిళా అధ్యక్షురాలు గుడివాడ లతీఫ్ గారు 68 వ వార్డు వై ఎస్ ఆర్ సి పి ఇంచార్జ్ గుర్రం నూకరాజు గారు విశాఖ జిల్లా సగర (ఉప్పర) సంఘం అధ్యక్షులు గుర్రం వెంకన్నగారు విశాఖ జిల్లా సగర (ఉప్పర) కన్వీనర్ గండికోట తాతారావు విశాఖ జిల్లా గౌరవ సలహాదారు. ఇతర సగర(ఉప్పర) సంఘం నాయకులు మరియు గుడివాడ అప్పన్న కాలనీ వైఎస్ఆర్సిపి నాయకులు గుర్రం త్రినాథ్, గుర్రం గోవిందు, లక్ష్మణరావు, సుధాకర్,కోటి,జనార్ధన్ మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు.

# యూసిడి పనుల నిమిత్తం పర్యటించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (ప్రజాపాలన) : గ్రేటర్ జీవీఎంసీ 97 వ వార్డులో సుజాతనగర్, వుడా కాలనీ, సప్తగిరి నగర్ పరిసర ప్రాంతాల్లో జివిఎంసి కమిషనర్ సుజన గురువారం ఉదయం యూ సి డి పనుల నిమిత్తం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ వర్షాకాల ప్రభావంతో డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు, అలాగే వాటిలో పందుల పెంపకం ఎక్కువగా ఉండడం వల్ల ప్రజా ఆరోగ్య దృష్ట్యా వాటిపై నివారణ చర్యలు తక్షణమే తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజు, 97 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి గంట లీలావతి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి నవరాత్రుల ప్రత్యేక పూజలు







విజయనగరం (ప్రజాపాలన) : నెల్లిమర్ల నియోజకవర్గం, పూసపాటిరేగ మండలం గుంపాం గ్రామంలో, దేవి ఉపాసకులు, పండిత్ రాకేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేక పూజలు, హెూమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ వినూత్న ధైవకార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్(లోక్ నభ)మాజీ సభ్యులు డాక్టర్.శ్రీమతి.బొత్స ఝాన్సీ లక్ష్మి,వైయస్సార్సీపీ జిల్లా నాయకులు బొత్స లక్ష్మణ రావు,నెల్లిమర్ల నియోజకవర్గ యువజన నాయకులు బొత్స చైతన్య బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,తదుపరి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో డాక్టర్ శ్రీమతి.బొత్స ఝాన్సీ లక్ష్మి హెూమ ప్రదక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, నెల్లిమర్ల నియోజకవర్గంలోగల నాలుగు మండలాల వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి బాధిత గృహిన్ని పరామర్శించిన సీపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి



విశాఖపట్నం (ప్రజాపాలన) : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ (జీవిఎంసీ)32వ వార్డు పరిది అల్లిపురం గ్రామంలో నివసిస్తున్న సీపీఐ నేత చెల్లూరి బుజ్జి ఇల్లు బుధవారం రాత్రి కురిసిన బారీవర్షాలకు ఇంటి స్లాబ్ కూలి నేలమట్టం అయ్యింది, ప్రమాదం విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి బాధిత గృహానికి వెళ్లి పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు, బాధిత కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు, ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగక పోవడం ఆనందదాయకమని నాయకులు ఊపిరి పీల్చుకున్నారు, ఈ సందర్శనలో సీపీఐ నగర కార్యదర్శి మరుపిళ్ళ పైడిరాజు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీమతి.ఎ విమల, చంద్రశేఖర్,టివి రావు, నందన్న శ్రీనివాసరావు, నూకరాజు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో రెండు నెలల్లో వీఎంఆర్డీప మాస్టర్ ప్లాన్ 2051 వరకూ పాలసీ ప్లాన్





విశాఖపట్నం (ప్రజాపాలన) : మెట్రోపాలిటిన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ మాస్టర్ ప్లాన్ డిసెంబర్ నెలాఖరుకు సిద్ధం కాబోతోంది, వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ తయారీ బాధ్యతను 2017లో లీ సంస్థకు అప్పగించారు, శాటిలైట్ ఇమేజ్ లభించకపోవడంవలన మాస్టర్ తయారీకి కొంత అవరోధం ఏర్పడింది, ఆ తరువాత మాస్టర్ ప్లాన్ను త్వరితగతిన నిర్వహిస్తున్న సమయంలో కరోనా వచ్చింది, అప్పటి నుంచి ఈ మాస్టర్ ప్లాన్ తయారీకి తీవ్ర ఆటంకం ఏర్పడింది, కరోనా తగ్గుముఖం పట్టడంతో మాస్టర్ ప్లాన్ తయారీపై దృష్టిసారించారు, 2041 సంవత్సరం వరకూ వీఎంఆర్డీఏ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఈ మాస్టర్ ప్లాన్లో పొందుపరచనున్నారు, ముఖ్యంగా రోడ్లు, గ్రీన్ ఏరియా, డ్రైనేజ్ సదుపాయం ఏవిధంగా కల్పించాలన్నది ఈ మాస్టర్ ప్లాన్ లో పొందుపరచ నున్నారు, అలాగే పారిశ్రామిక వాడలు, నివాసిత ప్రదేశాలు ఎక్కడెక్కడుం డాలన్నది ఈ మాస్టర్ ప్లాన్ లో పొందుపరచనున్నారు, కాగా, ఈ మాస్టర్ ప్లాన్ ముసాయిదాను మరికొద్ది రోజుల్లో తయారుచేసి ప్రజా భిప్రాయ సేకరణ కోసం వెబ్ సైట్లో అందుబాటులో ఉంచనున్నారు, దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు, సలహాలను తీసుకుని, అవసరం మేరక మాస్టర్ ప్లాన్లో మార్పులు, చేర్పులు చేయనున్నారు, ఇదిలా ఉండగా 2051 వరకూ వీఎంఆర్డీఏ పరిధిలో తీసుకోవలసిన విధానపరమైన నిర్ణయాలపై కూడా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్టు వీఎంఆర్డీఏ అధికారులు తెలియచేశారు. దీనివలన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వీలైనంత త్వరగా చేపట్టడానికి అవకాశం ఉంటుందని అధికారులు చెపుతున్నారు.

# జేసీ క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొడాలి నాని పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన జేసీ డాక్టర్ మాధవీలత, పౌరసరఫరాల శాఖ ఉద్యోగులు



విజయవాడ (ప్రజాపాలన) : విజయవాడలోని జిల్లా జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని పుట్టినరోజు కేకును కట్ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ టి మాధవిలత, డిఎస్ఓ మోహన్ రావు, పౌరసరఫరాల శాఖ ఉద్యోగులు మంత్రి కొడాలి నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగా కొడాలి నాని అందిస్తున్న సేవలను కొనియాడారు. మంత్రి కొడాలి నాని ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులను చేపట్టి రాష్ట్ర ప్రజలకు మరింతగా సేవలందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ మాధవిలత ఆకాంక్షించారు.

# సేవా తత్పరుడు దోమన చిన్నారావుకు ఘన సన్మానం



విశాఖపట్నం (ప్రజాపాలన) : జీవీఎంసీ గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ఏరియా గ్రీన్ పార్క్ కోలని జై భీమ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కేజీహెచ్ రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ జి .అర్జున్ వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతున్నారు .సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ అర్జున్ చేతుల మీదుగా సామాజిక సేవా అభ్యుదయవాది సేవాతత్పరుడు చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దోమన చిన్నారావుకు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు .డాక్టర్ జి అర్జున్ మాట్లాడుతూ దోమన చిన్నారావు 4 ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తూ అనేక రకాల సామాజిక కార్యక్రమాలు పేద ప్రజలకు ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు అనాథలకు అభాగ్యులకు గర్భిణీ స్త్రీలకు వలస కార్మికులకు మానసిక వ్యాధిగ్రస్తులకు నిరంతరం కృషి చేస్తూ ఎటువంటి రాజకీయాలు గానీ కుల మత బేధాలు లేకుండా తన సొంత నిధులతో విశాఖపట్నంలో ప్రజలందరి చేత శభాష్ అనిపించుకుంటున్న మహెూన్నత వ్యక్తి చిన్నారావు కు సన్మానించడం చాలా సంతోషకర విషయమని అని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీమతి రౌతు రాధా చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ వైస్ చైర్మన్ జాతీయ మహిళా అధ్యక్షురాలు( ఎస్సీ వింగ్) నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్( న్యూఢిల్లీ) శ్రీ వడ్లమూరి అప్పలకొండ జిల్లా ప్రోగ్రాం ఆర్గనైజర్ సి డబ్ల్యూసి మహా విశాఖపట్నం సిద్ధాంతుల శ్రీనివాసరావు రచయిత సి డబ్ల్యూ ఎస్.మహా విశాఖపట్నం సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో పోలీస్ సేవలు చిరస్మరణీయం'ఏఎస్ఐ ఓమ్మి



విశాఖపట్నం (ప్రజాపాలన) : దువ్వాడ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఓమ్మి శ్రీనివాసరావు, మ్యాజిక్ బస్సు ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో అగనంపూడి కెఎస్ఎన్ రెడ్డి నగర్లో'పోలీసు అమరవీరుల సంస్మరణ' దినోత్సవాలలో భాగంగా ఓమ్మి శ్రీనివాస రావు జ్యోతి ప్రజ్వలన చేసి పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శాంతిభద్రతలు,క్రైమ్,ట్రాఫిక్,మరియు ఏజెన్సీలో అసాంఘిక శక్తులను,అరికట్టడంలో ప్రాణాలు పణంగా పెట్టి పోలీసులు ఎంతోమంది మరణించడం జరిగింది,పోలీసు వ్యవస్థకు ప్రజలు సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు,ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పోలీసులు నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయడంతో సమాజంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారని అటువంటి వారికి ప్రజలు తోడ్పాటు గా ఉండాలని కోరారు,కోవిడ్19 సందర్భంగా చేతులు,పరిసర ప్రాంతాలు, పరిశుభ్రంగా ఉండాలని మ్యాజిక్ బస్సు వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు,మ్యాజిక్ బస్సు ట్రైనింగ్ కం మౌంట్ రింగ్ ఆఫీసర్ పేర్ల అప్పారావు మాట్లాడుతూ చేతులు శుభ్రం చేసుకోవడం వలన ఉపయోగాలు చెబుతూ వాటిని ఏడు రకాలుగా శుభ్రం చేసుకునే అవగాహన కల్పించారు,అనంతరం ముఖ్య అతిథి శ్రీనివాస రావు చేతుల మీదగా స్థానికులకు సబ్బులు,శానిటేషన్ పరికరాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ కె విష్ణు బాబు,యూత్ నాయకులు దువ్వాడ గణేష్,ఏఎన్ఎం పి రేవతి, ఆశా వర్కర్స్ జి మణి,ఎస్ఎల్సి జ్యోతి,అంగన్వాడీ టీచర్ బి సుబ్బలక్ష్మి,మ్యాజిక్ బస్సు ప్రతినిధులు జయశ్రీ,రోహిణి,గౌతమి,స్థానిక ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర బిసి శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కీ శుభాకాంక్షలు తెలిపిన దొడ్డి రమణలి



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 139 బీసీ కులాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఎం.పి విజయ సాయి రెడ్డి గారి సహకారంతో ప్రభుత్వం 56 కార్పొరేషన్లకు చైర్మన్లను మరియు 672 డైరెక్టర్లను నియమిస్తూ మొన్న ప్రకటన విడుదల చేసిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ఎస్సి ఎస్టి ప్రధాన కార్యదర్శి మర్దిపుడి పరదేశి ఆధ్వర్యంలో 76 వార్డు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దొడ్డి రమణ విచ్చేసి బిసి శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సంపంగి పార్వతి గారికి ముఖ్య బీసీ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంపంగి పార్వతి మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి,ఎం.పి.విజయ సాయి రెడ్డి అలాగే శాసనసభ్యుల తిప్పల నాగిరెడ్డి గారికి నియోజకవర్గ ప్రజలు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు నక్క వెంకటరమణ, సంపంగి ఈశ్వరరావు, పిట్ట రెడ్డి, ఓల్లేటి నూకరాజు, గొడ్డు కన్నారావు,ఇళ్ళ శివ, పితాని అప్పలరాజు, గోవింద్,అండిబోయిన సన్నీ, కరుణ, గెద్దాడ శంక,ర్ రాయి రమణ, పట్నాల శ్రీను, కండి పిల్లి శివ, కుప్ప కుమార్, అండిబోయిన స్వామి, టేబుడి శంకర్రావు, అజీర్, చొక్కారావు తదితరులు పోలోగోన్నారు.



## రాజశేఖర్కు హెల్త్ బులిటెన్ కూడా..




కరోనా వైరస్ దేశంలో ఎంతోమంది ప్రముఖుల ప్రాణాలు తీసింది. వయసు మీద పడ్డ వాళ్లకు మాత్రమే ఇది ప్రమాదం అనుకోవడానికి వీల్లేదు. తెలియని ఆరోగ్య సమస్యలున్న చిన్న వయస్కులు సైతం ఈ వైరస్ ధాటికి ప్రాణాలు కోల్పోయారు. బాలీవుడ్లో సంగీత దర్శకుడు వాజిద్ ఖాన్ సైతం కరోనాతో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇక కరోనా మరణాల్లో అత్యంత విషాదకరమైందంటే లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యందే. కరోనాతో ఆసుపత్రిలో చేరి తాను బాగానే ఉన్నానంటూ హుషారుగా చెప్పిన ఆయన నెలన్నర రోజుల పాటు కరోనాతో పోరాడి ఓడిపోయారు. ఒక దశలో బాగానే కోలుకున్నట్లు అనిపించిన ఆయన.. ఉన్నట్లుండి విషమ స్థితికి చేరుకుని తుది శ్వాస విడవడం అభిమానుల్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సెలబ్రెటీలెవరైనా కరోనాతో ఇబ్బంది పడుతున్నారంటే అభిమానుల్లో ఆందోళన నెలకొంటోంది. ఐదు రోజుల కిందట సీనియర్ హీరో రాజశేఖర్ తనతో పాటు భార్య ఇద్దరు కూతుళ్లు కరోనా బారిన పడ్డట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. శివాని శివాత్మిక ఇద్దరూ కరోనా నుంచి కోలుకోగా.. తాను జీవిత ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నట్లు రాజశేఖర్ తెలిపారు. కాగా రాజశేఖర్ పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నట్లు తాజాగా ఆయన చిన్న కూతురు శివాత్మిక ట్విట్టర్లో వెల్లడించడంతో పరిశ్రమలో ఆందోళన నెలకొంది. రాజశేఖర్ అభిమానులు కూడా కంగారు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు చికిత్స అందిస్తున్న సిటీ న్యూరో సెంటర్ ఆసుపత్రి హెల్త్ బులిటెన్ కూడా రిలీజ్ చేయడం గమనార్హం. రాజశేఖర్ను ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించిన ఆ ఆసుపత్రి.. ఆయనకు వెంటిలేటర్ కూడా పెట్టినట్లు తెలిపింది. ఐతే బాలుకు పెట్టినట్లు గొంతు లోపలికి పైప్ పంపి పెట్టిన వెంటిలేటర్ కాదిది. ఊపిరితిత్తులు పని చేయనపుడు కృత్రిమ శ్వాస అందించే వెంటిలేటర్ అది. రాజశేఖర్ అలా కాకుండా ముఖానికి మాస్క్ పెట్టి ఆక్సిజన్ అందిస్తున్నారన్నమాట. ఊపిరితిత్తుల్లో కొంత ఇన్ఫెక్షన్ ఉండి శ్వాస తీసుకోవడానికి కొంచెం ఇబ్బంది పడుతున్నపుడు ఈ వెంటిలేటర్ పెడతారు. దీన్ని నాన్-ఇన్వేసివ్ వెంటిలేషన్ అంటారు. రాజశేఖర్ పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లుగా బులిటెన్ లో పేర్కొనడం ఊరటనిచ్చే విషయం.

## 'భీమ్' కోసం నాలుగు భాషల్లో గర్జించిన 'రామరాజు'...!




దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటిస్తున్న చిత్రం 'ఆర్.ఆర్.ఆర్'(రౌంద్రం రణం రుధిరం). చరణ్ 'అల్లూరి సీతారామరాజు'గా నటిస్తుండగా.. తారక్ 'కొమురం భీమ్' పాత్రలో నటిస్తున్నాడు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'భీమ్ ఫర్ రామరాజు' విడుదలవ్వగా.. తాజాగా కొమురం భీమ్ 119వ జయంతి సందర్భంగా 'రామరాజు ఫర్ భీమ్' పేరుతో తారక్ ఇంట్రో వీడియో రిలీజ్ చేశారు. ఎన్టీఆర్ స్టన్నింగ్ విజువల్స్ కి చరణ్ వాయిస్ తోడై ఈ టీజర్ విశేష స్పందన తెచ్చుకుంది. రామ్ చరణ్ వాయిస్ ఓవర్ తో "వాడు కనబడితే సముద్రాలు తడబడతాయి.. నిలబడితే సామ్రాజ్యాలు సాగిల పడతాయి.. వాడి పొగరు ఎగిరే జెండా.. వాడి ధైర్యం చీకట్లని చీల్చే మండుటెండ.. వాడు భూతల్లి చనుబాలు తాగిన మన్యం ముద్దుబిడ్డ.. నా తమ్ముడు గోండు బెబ్బులి.. కొమరం భీమ్" అంటూ ఎన్టీఆర్ పాత్రని పరిచయం చేశాడు. ఈ టీజర్ కి కె.కె. సెంథిల్ కుమార్ అందించిన అద్భుతమైన విజువల్స్ మరియు కీరవాణి అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ మరో స్థాయికి తీసుకెళ్లాయి. అలానే రామ్ చరణ్ వాయిస్ ఓవర్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఎన్టీఆర్ 'భీమ్ ఫర్ రామరాజు' కోసం తెలుగు తమిళ కన్నడ హిందీ భాషల్లో వాయిస్ ఓవర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రామ్ చరణ్ కూడా తెలుగు తమిళ కన్నడ హిందీ భాషల్లో 'రామరాజు' కోసం గర్జించాడు. నిజానికి ఈ టీజర్ కి ముందు చరణ్ తెలుగులో మాత్రమే డబ్బింగ్ చెప్పగలడని.. తమిళ కన్నడ హిందీ భాషల్లో కష్టమే అని కామెంట్స్ చేసారు. అయితే చరణ్ మాత్రం మూడు దక్షిణాది భాషలతో పాటు హిందీలో కూడా మంచి ఈజ్ తో డబ్బింగ్ చెప్పి అందరిని ఆశ్చర్యపరిచాడు. కాకపోతే మలయాళ వర్షన్ కి మాత్రం వేరే ఆర్టిస్టుతో డబ్బింగ్ చెప్పించారు. 'రామరాజు ఫర్ భీమ్' ప్రస్తుతం నేషనల్ వైడ్ ట్రెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో యూట్యూబ్ లో భీమ్ టీజర్ రికార్డులు తిరగరాస్తోంది. విడుదలైన 7 నిమిషాల్లోనే 100%ఖ% లైక్స్ సాధించిన టీజర్ గా రికార్డ్ క్రియేట్ చేసింది. ఏదేమైనా ఇద్దరు స్టార్ హీరోలకు సంబంధించిన ఇంట్రో వీడియోలు రిలీజ్ చేయడంలో రాజమౌళి అవలంభించిన విధానాన్ని పొగడకుండా వుండలేము. ఎందుకంటే రామరాజు టీజర్ లో చరణ్ విజువల్స్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ని కలిపి ఇద్దరు హీరోలకి న్యాయం చేసిన జక్కన్న.. ఇప్పుడు భీమ్ ఇంట్రో వీడియోలో ఎన్టీఆర్ విజువల్స్ కి చరణ్ వాయిస్ ని జత చేసి చూపించాడు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. అలియా భట్ - ఒలీవియా మోరిస్ - అజయ్ దేవగన్ - శ్రియా - సముద్రఖని - అలిసన్ డూడీ - రే స్టీవెన్ సన్ ఈ మూవీలో ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భారీ అంచనాలకు తగ్గట్టు రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ఇటీవలే తిరిగి ప్రారంభమైంది. వీలైనంత త్వరగా చిత్రీకరణ పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహకాలు చేస్తున్నారు.

## ఫ్యామిలీ ఫ్యామిలీ ఓటీటీకే అంకితమయ్యారుగా..



ఓటీటీ రిలీజ్ అంటే థియేటర్ యజమానులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఇటు హైదరాబాద్ పరిశ్రమలో విప్లవాన్ని అణచివేసినా కానీ.. అటు కోలీవుడ్ లో పప్పులుడకడం లేదు. ఎగ్జిబిటర్లు అంతా ఏకమై స్టార్ హీరోల్నే ఆటాడేస్తున్నారు. లాక్ డౌన్ పర్యవసానమిది. అయితే అన్నిటినీ ఎదురించి నిలబడ్డాడు స్టార్ హీరో సూర్య. అతడు తన సినిమా ఆకాశం నీ హద్దురా(సూరరై పొట్రూ) ని ఓటీటీకి విక్రయించడమే గాక.. తదుపరి చిత్రాల్ని ఓటీటీల్లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాడని సమాచారం ఉంది. ఇప్పుడు అన్నబాటలోనే వెళుతున్నాడు తమ్ముడు కూడా. సూర్య సోదరుడు కార్తీ కూడా ఓటీటీ బాటలోనే వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం హాట్ టాపిక్ గా మారింది. సూరియా తరువాత.. కార్తీ చిత్రం 'సుల్తాన్' డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ దక్కించుకుందని తెలుస్తోంది. ఈ చిత్రంతోనే రష్మిక మందన తమిళ చిత్ర పరిశ్రమలోకి ప్రవేశిస్తోంది. అయితే అమెజాన్ కు హక్కులను విక్రయించినా.. 'సుల్తాన్' ప్రత్యక్ష %ాు% విడుదలకు వెళ్తున్నదే ఇక్కడ ట్విస్టు. మహమ్మారికి ముందు మాదిరిగానే ఈ చిత్రం థియేట్రికల్ విడుదలకు సంసిద్ధమవుతోందట. థియేట్రికల్ రిలీజ్ అయిన ఒక నెల తర్వాత మాత్రమే అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతుంది. ఈ రెండు సినిమాలకు ముందు జ్యోతిక నటించిన 'పొన్మగల్ వంధల్' కూడా నేరుగా అమెజాన్ లో విడుదలైంది. మొత్తానికి అమెజాన్ ప్రైమ్ కి సూర్య కుటుంబం అంకితమైంది అంటూ ఎగ్జిబిటర్ సెక్టార్ లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఎగ్జిబిటర్లు వ్యతిరేకిస్తున్నా అవేవీ పట్టించుకోకుండా సినిమా నష్టపోకుండా జాగ్రత్త పడుతున్న సూర్య ప్రతిదీ తెలివిగా ప్లాన్ చేస్తున్నారన్న చర్చా అభిమానుల్లో సాగుతోంది.

## 110 డిగ్రీల కోణంలో ఇల్లీ టోన్డ్ ఒంపు సొంపులు



సన్నజాజి సోయగం ఇలియానా ఇన్ స్టా ట్రీట్ గురించి చెప్పాల్సిన పనే లేదు. దిశా పటానీ.. అదాశర్మ లాంటి సోషల్ మీడియా రెబల్ క్వీన్స్ తో పోటీపడుతోంది ఈ భామ కూడా. ముఖ్యంగా ప్రియుడు ఆండ్రూ నీబోన్ కి బ్రేకప్ చెప్పేశాక డీప్ క్రైసిస్ లోకి వెళ్లిపోయిన ఈ భామ ఇప్పుడిప్పుడే అన్నిటినీ మర్చిపోతూ నిరంతరం ఫ్యాన్స్ కి టచ్ లో ఉంటోంది. ఆ క్రమంలోనే ఇల్లీ బేబీ లుక్ పరంగా మార్పులు చేసేందుకు నిరంతరం జిమ్ కి వెళ్లి తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఇటీవల ఇలియానా సన్నజాజి రూపానికి సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఇన్ స్టా వేదికగా రెగ్యులర్ గా వేడెక్కించే జిమ్మింగ్ వీడియోలు.. ఫోటోలతో హీటెక్కిస్తోంది. తాజాగా ఈ సిరీస్ లో మరో కొత్త ఫోటో అంతే ఇదిగా ఆకర్షిస్తోంది. 110 డిగ్రీల కోణంలో ఇల్లీ టోన్డ్ ఒంపు సొంపులు బోయ్స్ గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలు వాట్సాపుల్లో వైరల్ గా మారింది. మరోవైపు తన ఫ్రెండు నర్గిస్ ఫక్రీ 41వ పుట్టినరోజు సందర్భంగా ఇలియానా సెలబ్రేషన్ అంతే ఇదిగా బాలీవుడ్ సర్కిల్స్ లో చర్చకు వచ్చింది. నర్గీస్ స్పెషల్ డే సందర్భంగా..మెయిన్ తేరా హీరో సహనటులు ఇలియానా డి క్రజ్ ... వరుణ్ ధావన్ పుట్టినరోజు బేబికి శుభాకాంక్షలు తెలిపారు. అప్పటి సెట్స్ నుంచి కొన్ని ఫోటోల్ని ధావన్ బోయ్ పంచుకున్నాడు. ఇలియానా-నర్గీస్ - వరుణ్ ల రొమాంటిక్ యాక్షన్ మూవీ 2014 లో విడుదలైంది. ఇలియానా ప్రత్యేకించి నర్గిస్ ఫక్రీ అద్భుతమైన చిత్రాన్ని పోస్ట్ చేసి ఆసక్తికర వ్యాఖ్యను జోడించింది. ఈ ఎత్తైన అందమైన అమ్మాయికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపింది.

## జక్కన్న ఏం చెప్పబోతున్నాడో మరి...?







దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కుతున్న భారీ మల్టీస్టారర్ 'ఆర్.ఆర్.ఆర్'. యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోలుగా నటిస్తున్న ఈ సినిమాలో అలియా భట్ - ఒలీవియా మోరిస్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో రూపొందనున్న ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. అజయ్ దేవగన్ - శ్రియా - సముద్రఖని - అలిసన్ డూడీ - రే స్టీవెన్ సన్ ఈ మూవీలో ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో 'కొమురం భీమ్'గా తారక్.. 'అల్లూరి సీతారామరాజు'గా చరణ్ నటిస్తున్నారు. 'ఆర్.ఆర్.ఆర్' నుంచి ఇద్దరు హీరోలకు సంబంధించిన ఇంట్రో వీడియోలు విడుదలయ్యాయి. భారీ అంచనాలతో వస్తున్న ఈ సినిమాకి ఈ వీడియోలు మరింత హైప్ ని తీసుకొచ్చాయి. అదే సమయంలో ఎన్టీఆర్ - చరణ్ లుక్స్ ని బట్టి జక్కన్న ఏమి చెప్పబోతున్నాడో అని అందరూ ఆలోచిస్తున్నారు. చరిత్ర ప్రకారం తెలంగాణకు చెందిన విప్లవవీరుడు కొమురం భీమ్ మరియు ఆంధ్ర ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ఎప్పుడూ ఒకరినొకరు కలుసుకోలేదు. కానీ ఇప్పుడు రాజమౌళి వీరిద్దరినీ ఒకచోట చేర్చి స్టోరీ చెప్పబోతున్నాడు. నిజానికి రాజమౌళి 'ఆర్.ఆర్.ఆర్' సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి ఇదొక ఫిక్షనల్ స్టోరీ అని.. అల్లూరి సీతారామరాజు - కొమురం భీమ్ కొన్ని రోజులు కనిపించకుండా పోయిన పీరియడ్ లో ఇద్దరూ కలిసి పోరాడితే ఎలా ఉంటుందనే ఐడియా ఇదని.. దేశభక్తి కంటే వారి మధ్య ఉండే స్నేహం గురించి ప్రధానంగా చెప్పబోతున్నానని చెప్పుకుంటూ వచ్చాడు. అందులోనూ 'భీమ్ ఫర్ రామరాజు'లో చరణ్ ని పోలీసుగా చూపించిన రాజమౌళి.. 'రామరాజు ఫర్ భీమ్' వీడియోలో తారక్ ని ఒక ముస్లిమ్ యువకుడిగా చూపించాడు. ఇద్దరినీ యుద్ధవీరులుగా చూపిస్తూ రామరాజు - భీమ్ సోదరభావంతో మెలుగుతుంటారనే విషయాన్ని టీజర్స్ తో వెల్లడించారు. అంతేకాకుండా చరణ్ ని నిప్పుల్లో చూపించిన రాజమౌళి.. ఎన్టీఆర్ ని నీళ్లలో చూపించాడు. రెండు వీడియోలలో ప్రతి ఫ్రేమ్ లో నీటికి నిప్పుకి ప్రతీకగా నిలిచే షాట్స్ తో వేరియేషన్ చూపించాడు. ఫస్ట్ లుక్ పోస్టర్స్ లో కూడా ఈ తేడా స్పష్టంగా కనిపించేలా డిజైన్ చూపించాడు. దీంతో ఎవరూ ఊహించనిది తెరపై చూపించే జక్కన్న ఈసారి ఏం చెప్పబోతున్నాడో అని అందరికి ఆత్రుత మొదలైంది. ఏదేమైనా స్టోరీ టెల్లింగ్ లో మాస్టర్ అనిపించుకున్న రాజమౌళి.. 'ఆర్.ఆర్.ఆర్' లో కూడా అందరిని మెప్పించే విధంగా తెరపై ప్రెజెంట్ చేయబోతున్నాడనేది మాత్రం స్పష్టం అయింది. దర్శకధీరుడు సిల్వర్ స్క్రీన్ మీద ఆవిష్కరించే ఈ విజువల్ వండర్ ని చూడాలంటే ఇంకొన్నాళ్ళు ఆగాల్సిందే.

## 2020 మనందరికీ రోలర్-కోస్టర్ రైడ్ అంటున్న కె బ్యూటీ



మల్లీశ్వరిగా తెలుగు తెరకు పరిచయమైంది కత్రినా కైఫ్. వెంకీ బాలయ్య లాంటి స్టార్ల సరసన నటించింది. అయితే ఆ తర్వాత తెలుగు పై ఏమంత మక్కువ చూపించలేదు ఈ అమ్మడు. పూర్తిగా బాలీవుడ్ లో బిజీ అయిపోయి ఆ పరిశ్రమకే అంకితమైంది. ఏజ్ ఎంత ముదురుతున్నా ఈ అమ్మడి క్రేజు పెరుగుతోందే కానీ తగ్గలేదు. ఇక 2019 ఏమంత కలిసి రాకపోయినా 2020 తనకు 'రోలర్-కోస్టర్ రైడ్' అంటూ ఆనందంగా చెబుతోంది. 2020 అయ్యో రామా కరోనా! అని అంతా బాధ పడుతుంటే క్యాట్ మాత్రం అందుకు భిన్నంగా స్పందించింది. ఈ సంవత్సరం తన జీవితాన్ని మెరుగుపరుచుకునే అవకాశంగా చూస్తానని చెప్పింది. కత్రిన కైఫ్ ఇటీవలి ప్రతికూలతల మధ్య కూడా ఈ సంవత్సరాన్ని ఎలా ఉపయోగించుకున్నారనే దాని గురించి ప్రశ్నిస్తే... ఇప్పటివరకు జరిగినదానిని ఆశావాద దృక్పథం కోణంలో చూడాలనుకుంటోందట. అన్ని చెడు రోజులే కాదు.. మంచి రోజులు వస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. ఈ సమయంలో ఆత్మపరిశీలన కోసం చాలా సమయం దక్కింది. షూటింగులను తిరిగి ప్రారంభించిన తర్వాత కూడా లాక్ డౌన్ లో ప్రారంభించిన కొత్త దినచర్యను కొనసాగించాలని భావిస్తోంది. కత్రినా కైఫ్ ఒక షో మిస్సయినంత మాత్రాన నిరాశ స్థితిలో లేదు. 2020 మనందరికీ రోలర్-కోస్టర్ రైడ్ అని అంటోంది. మనలో వేడిని మిశ్రమాన్ని మార్చే తరుణమిదే అని నర్మగర్భ వ్యాఖ్యలు చేసింది. కష్టాల కడలి నుంచి మనం చాలా బలంగా బయటకు వచ్చి జీవితంలోని చిన్న ఆనందాలకు విలువ ఇవ్వడం ప్రారంభించవచ్చని కత్రిన అంది. ప్రతి ప్రతికూలత ఒక గొప్ప అవకాశానికి దారి తీస్తుందని నమ్ముతున్నట్టు తెలిపింది. నా జీవితాన్ని మెరుగుపర్చడానికి ఈ సంవత్సరాన్ని ఒక గొప్ప సందర్భంగా చూశానని చెప్పారు. అన్నట్టు కే బ్రాండ్ సౌందర్య సాధనాల అమ్మకాలు జోరుగానే సాగుతున్నట్టున్నాయి. ఇప్పటికే ఈ బ్రాండ్ ని ప్రారంభించి ఏడాది పూర్తవ్వడంతో మాంచి జోష్ లో ఉన్న క్యాట్ రోలర్ కోస్టర్ రైడ్ అంటూ ఉబ్బితబ్బిబ్బవుతోందన్నమాట. కె బ్యూటీ కె కమ్యూనిటీ పేరుతో సౌందర్య ఉత్పత్తులు ఇప్పటికే మార్కెట్లో వైరల్ అయిన సంగతి తెలిసినదే. సినిమాల్లేకపోయినా బిజినెస్ లో బాగానే ఆర్జించేస్తోంది కత్రిన. కెరీర్ సంగతి చూస్తే... రోహిత్ శెట్టి 'సూర్యవంశీ' లో అక్షయ్ కుమార్ సరసన నటిస్తోంది. ఈ చిత్రం మార్చి 24 న థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. కరోనావైరస్ మహమ్మారి లాక్డౌన్ కారణంగా వాయిదా పడింది. ఇది కాకుండా అలీ అబ్బాస్ జాఫర్ రాబోయే సూపర్ హీరో చిత్రానికి కూడా కత్రిన సిద్ధమవుతోంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com